జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## వరంగల్
ములుగు - మహబూబాబాద్
జనగామ - జయశంకర్ భూపాలపల్లి - హన్మకొండ
శనివారం | 7 | మార్చి | 2026 • పేజీలు : 11



## భూపాలపల్లి జిల్లా నాలుగవ పోలీస్ క్రీడలు ప్రారంభం

- పోలీస్ సిబ్బంది ఆరోగ్య చైతన్యం కోసమే ఈ క్రీడలు
- జిల్లా ఎస్పీ సంకీర్త్



**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ మార్చి 06 (ప్రజా జ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పోలీస్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి నాలుగవ పోలీస్ క్రీడలను శుక్రవారం రోజున జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ప్రారంభించారు. ఈ స్పోర్ట్స్ మీట్ లో సుమారు

మిగతా 2 లో...



# అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి

- జిల్లా అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలి
- అధికారులంతా ప్రజలతో మమేకం కావాలి
- 99 రోజుల కార్యక్రమాల్లో ప్రజలను భాగస్వాములు చేయాలి

**వ ర ంగ ల్ / మ హ బూబాబాద్, మార్చి 06 (ప్రజాజ్యోతి):** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన ప్రతి లబ్ధిదారుకు చేరేలా అధికారులు కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. శుక్రవారం ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంపై మహబూబాబాద్ ఐడీఓసి కార్యాలయంలో ఉమ్మడి వరంగల్ జిల్లాల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్, ప్రభుత్వ విప్ రామచంద్ర నాయక్, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శాసన సభ్యులు మురళి నాయక్, దొంతి మాధవరెడ్డి, రాజేందర్ రెడ్డి, కె ఆర్ నాగరాజు, రేవూరి ప్రకాష్‌రెడ్డి, వరంగల్ మేయర్

మిగతా 2 లో...



## ఈవీఎం గోదాంలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్

**హనుమకొండ మార్చి 06 (ప్రజా జ్యోతి )** వరంగల్ ఎనుమాముల వ్యవసాయ మార్కెట్ యార్డులో ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూము గోదాంలను హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ శుక్రవారం తనిఖీ చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు త్రైమాసిక తనిఖీలలో భాగంగా గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా స్ట్రాంగ్ రూమ్ గోదాంలలో జిల్లాకు సంబంధించి ఎన్ని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్లు( ఈవీఎంలు ), వివిప్యాట్లను భద్రపరిచారని కలెక్టర్ ఎన్నికల విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. స్ట్రాంగ్ రూమ్ ల వద్ద సీసీ కెమెరాలు నిఘా, పోలీసు భద్రత ను కలెక్టర్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతా పర్యవేక్షణకు సంబంధించిన రికార్డును కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ గోదాం ల వద్ద భద్రతను, సీసీ కెమెరాలు నిఘాను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎన్.రవి, హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ.వి. శ్రీనివాసరావు, కుసుమ శ్యాంసుందర్, నాగవెల్లి రజిని కాంత్, సయ్యద్ ఫైజుల్లా, ఎండి. నేహాల్, తదితరులతోపాటు ఎన్నికల విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## ఏటూర్ నాగారం యువకునికి సివిల్స్‌లో ర్యాంక్

**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** ములుగు జిల్లా, ఏటూరునాగారం మండలానికి చెందిన దైనంపల్లి ప్రవీణ్ తన కృషి, పట్టుదలతో మరో విజయాన్ని సాధించారు. కష్టపడి చదివితే ఏదైనా సాధ్యమేనని ఆయన నిరూపించారు. ఇటీవల నిర్వహించిన గ్రూప్–1 పరీక్షల్లో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికైన ప్రవీణ్, డీఎస్పీ శిక్షణ పొందుతూనే తాజాగా విడుదలైన UPSC సివిల్స్ ఫలితాల్లో 793వ ర్యాంక్ సాధించి ములుగు జిల్లాకు ఏటూర్ నాగారం మారుమూల ప్రాంతంలోనీ మానస పల్లి దళిత వాడ కి గర్వకారణంగా నిలిచారు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన ప్రవీణ్‌ను పారిశుద్ధ్య కార్మికురాలిగా పనిచేస్తున్న ఆయన నానమ్మ ఎంతో కష్టపడి పెంచారు. ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ చదువులో ముందుకు సాగిన ప్రవీణ్ ఈ విజయాన్ని అందుకోవడం ప్రేరణగా నిలుస్తోంది. ప్రవీణ్ సాధించిన ఈ విజయంపై స్థానిక ప్రజలు, స్నేహితులు, ప్రజాప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేస్తున్నారు.



## సమన్వయంతో పాలక మండలి పని చేయాలి..

- పట్టణాభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం..
- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి..



**పరకాల, మార్చి 06, (ప్రజాజ్యోతి):** పరకాల పట్టణంలోని మున్సిపాలిటీ కార్యాలయంలో నూతన పాలక మండలి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి హాజరై నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మున్సిపల్ చైర్మన్ పావుశెట్టి సునీల్ కుమార్, పాలక మండలి సభ్యులకు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. అనంతరం శాలువాతో కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పట్టణ అభివృద్ధి ప్రజల ఆశయాలను నెరవేర్చే విధంగా పాలక మండలి పని చేయాలి అని, పరకాల పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసే దిశగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందించేందుకు మున్సిపాలిటీ పాలక మండలి కృషి చేయాలని కోరారు. పరకాల పట్టణ అభివృద్ధికి నూతన కౌన్సిలర్లు అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజు ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూపాలపల్లి జిల్లా నాలుగవ పోలీస్ క్రీడలు ప్రారంభం





(మొదటి పేజీ తరువాయి...)

194 మంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసుల కోసం ట్రాక్ ఈవెంట్స్‌తో పాటు క్రికెట్, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్ వంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పోలీస్ సిబ్బందిలో క్రీడాస్ఫూర్తి, ఆరోగ్య చైతన్యం మరియు ఐక్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు. అనంతరం ఎస్పీ వాలీబాల్ పోటీలను ప్రారంభించారు. అలాగే ఎస్పీ తో కలిసి ఫ్రెండ్లీ మ్యాచ్ ఆడారు. జిల్లా పోలీస్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం కింద జిల్లాలోని 13 పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల యువతతో 13 జట్లను తీసుకొని వారికి వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలు నిర్వహించరు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, భూపాలపల్లి డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సీఐలు, ఎస్ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు విద్యార్థుల దుర్మరణం







**హసన్ పర్తి,మార్చి–6(ప్రజాజ్యోతి):** హసన్ పర్తి మండల కేంద్రంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. ఎస్ఆర్ విద్యాసంస్థకు చెందిన ఇద్దరు విద్యార్థులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనాన్ని ఇసుక లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొనడంతో వారు అక్కడికక్కడే మృతి చెందారు. మృతులను వరంగల్ ఎల్లమ్మ బజార్‌కు చెందిన ఆకుతోట సుప్రతిక, మంగపేటకు చెందిన అక్రమ్‌గా పోలీసులు గుర్తించారు. ప్రమాద సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వివరాలు సేకరించారు.మృతదేహాలను శవపరీక్ష నిమిత్తం వరంగల్ ఎంజిఎం ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న మృతుల తల్లిదండ్రులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని గుండెలవిసేలా విలపించారు. వారి రోదనలు అక్కడ ఉన్నవారిని కూడా కంటతడి పెట్టించాయి. ఈ ఘటనపై హసన్ పర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# అర్హులైన ప్రతి లబ్ధిదారుకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా అధికారులు కృషి చేయాలి





(మొదటి పేజీ తరువాయి...)

గుండు సుధారాణి, కూడా చైర్మన్ ఇనగల వెంకట్రామిరెడ్డి, ఉమ్మడి జిల్లాల కలెక్టర్లు, మునిసిపల్ చైర్పర్సన్స్, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలనే లక్ష్యంతో ఈ నెల 6వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా మరియు వైద్య రంగాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి తెలిపారు. మంత్రి మాట్లాడుతూ ప్రజా పాలన కార్యక్రమం నిర్వహణలో ఉమ్మడి వరంగల్ జిల్లాను ప్రథమ స్థానంలో ఉండేలా ప్రజలను భాగస్వామ్యం చేస్తూ ప్రజా ప్రతినిధుల సమక్షంలో ఘనంగా నిర్వహించాలన్నారు. ప్రజలతో మమేకమై వారితో కలిసి పనిచేసినప్పుడే సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు అవకాశం ఉందని సీఎం భావించి ఈ కార్యక్రమాన్ని శ్రీకారం చుట్టారని, దీన్ని అమలుచ్చేసే భాద్యత అధికారులదే అన్నారు.సమీక్ష సమావేశంలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఇచ్చిన సూచనలు, సలహాలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంటుందని తెలిపారు. మంచి ఉద్దేశంతో అమలు చేస్తున్న కార్యక్రమం ద్వారా గ్రామ పంచాయతీలకు, సర్పంచులకు గతంలో ఎప్పుడూ లేని విధంగా అందనున్నాయని పేర్కొన్నారు. స్పెషల్ డ్రైవ్ లో భాగంగా ఒక్క రూపాయి కూడా దుర్వినియోగం కాకుండా సర్పంచులు, కార్యదర్శులు గ్రామ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఇందుకోసం ప్రత్యేక సెక్టార్ అధికారులను నియమించాలని కలెక్టర్లకు ఆదేశించారు. అలాగే గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ ఆలోచనలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల వద్దకు సమర్థంగా తీసుకెళ్లాలని అధికారులకు సూచిస్తూ, కలెక్టర్లు మరియు అధికారులు తమకు ఉన్న అవకాశాలను వినియోగించి ప్రజలకు మంచి చేయాలనే తపనతో సేవ చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై పట్టణ ప్రాంతాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో కూడా విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ప్రజలు మరియు ప్రభుత్వానికి మధ్య అధికారులు వారధులుగా ఉంటారని, అధికారుల పనితీరుతోనే ప్రభుత్వానికి మంచి గుర్తింపు వస్తుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పట్టుదలతో ప్రారంభించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసి వరంగల్ జిల్లాను ముందువరుసలో నిలిపేలా అధికారులు కృషి చేయాలని కోరారు. అలాగే ప్రజల సమస్యల పరిష్కారంలో ఏ అంశాన్నీ నిర్లక్ష్యం చేయకుండా, రెవెన్యూ శాఖతో కలిసి పోలీస్ శాఖ సమన్వయంతో భూ సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసి ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మంత్రి కోరారు. ప్రజావాణి ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రజావాణి దరఖాస్తుల పరిష్కార స్థితిని దరఖాస్తుదారులు తెలుసుకునేలా ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ను రూపొందించి సమాచారం వారి సెల్ ఫోన్లకు చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బాలికల వసతి గృహాల్లో ఇన్సినిరేటర్లు ఏర్పాటు చేయాలని, మండల స్థాయిలో ఆరోగ్య సదస్సులు నిర్వహించి వైద్య పరీక్షలు చేపట్టాలని మంత్రి పేర్కొన్నారు. అలాగే గ్రామ పంచాయతీ వార్డు సభ్యులు, సర్పంచులు, మున్సిపల్ కౌన్సిలర్లు, ఛైర్మన్ లకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో పాల్గొన్న వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ లు జిల్లాలో 99 రోజులు పాటు జరుగనున్న ప్రజాపాలన ...ప్రగతి ప్రణాళిక కార్యక్రమాల రోజు వారి షెడ్యూల్ ను వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, శాఖల వారీగా వారాల ప్రణాళిక రూపొందించి పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించనున్నట్లు తెలిపారు. ఎంపీ, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ లు, జిడబ్ల్యుఎంసి మేయర్, ఎమ్మెల్యేలు తమ తమ నియోజకవర్గాల్లో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలు చేస్తున్న 99 రోజుల కార్యాచరణ కార్యక్రమం పై పలు సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలకు నేరుగా ఉపయోగపడే అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని అధికారులను కోరారు. గ్రామీణ, పట్టణ, ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, రోడ్ల మరమ్మతులు, ప్రభుత్వ భవనాల అభివృద్ధి వంటి పనులను ప్రాధాన్యతగా తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లు, డిఎఫ్ ఓ లు, ఆదనవు కలెక్టర్లు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆధునిక పద్ధతులతో ఉద్యాన పంటలతో అధిక దిగుబడి





**ఆత్మకూరు, మార్చి 06 (ప్రజాజ్యోతి):** ఆధునిక పద్ధతులు పాటించి ఉద్యాన పంటలతో అధిక దిగుబడి పొందవచ్చని జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. అనసూర్య తెలిపారు. ఆత్మకూర్ మండలం అక్కంపేట గ్రామంలో ఉద్యాన శాఖ ఆధ్వర్యంలో ఆధునిక పద్ధతులలో పూల సాగుపై రైతు శిక్షగా కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన శాఖ అధికారి జి. అనసూర్య మాట్లాడుతూ.. రైతులకు ఉద్యాన శాఖ ద్వారాల సబ్సిడీ వివరాలను తెలియజేసి, రైతులు ఆయిలుపామ్, కూరగాయలు, పూవులు తదిదర పంటలు సాగుచేసి మేలైన దిగుబడులను సాధించవచ్చ అన్నారు. ఉద్యాన శాస్త్రవేత్త జి. వేణుగోపాల్ పూల సాగులో చేపట్ట వలసిన జాగ్రత్తలను, సస్యరక్షణ చర్యలను వివరించారు. సర్పంచ్ ముద్దం సాంబయ్య ఈ కార్యక్రమం ఉద్దేశించి మాట్లాడుతూ..శాస్త్రవేత్తలు చెప్పిన విధంగా ఆధునిక పద్ధతుల లో ఉద్యాన పంటలు సాగు చేసి అధిక మరియు మేలైన దిగుబడులను సాధించి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని రైతులకు తెలియపరిచినారు. ఉద్యాన శాఖ నుంచి వచ్చే అన్ని రకాల రాయితీలను గ్రామంలోని అందరి రైతులు వినియోగించుకోవాలని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ అధికారి బి. మానస, ఉద్యానశాఖ విస్తరణ అధికారి దేవేందర్, ఆయిల్ పామ్ ఫీల్డ్ ఆఫీసర్స్ ప్రవీణ్, రంజిత్, భరత్, రైతులు పెండ్లి రమేష్, ముస్కూ ఇందిర, ఎరుకల మల్లారెడ్డి, కడుదుల రమణ రెడ్డి తదితరులు పాల్గన్నారు.

# విద్యార్థులు చెడు మార్గాలలో ప్రయాణించి తల్లిదండ్రులకు తలవంపులు తీసుకురావద్దు







- **చిన్న చిన్న సమస్యలకు కృంగి పోయి ఆత్మహత్యలకు పాల్పడ వద్దు**
- **నైతిక విలువలను పెంపొందించు కోవాలి**
- **జాగృతి కళాబృందం వ్యవస్థాప కులు ఎస్సై రావెళ్ళ రామారావు**

**రాయపర్తి మార్చి 6 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని పి ఎం శ్రీ జెడ్పి హెచ్ ఎస్ కొండూరు పాఠశాలలో శుక్రవారం జెండర్ ఈక్విటీ, లింగసమానత్వం ,కౌమారదశలో విద్యార్థులు ఎదు ర్కొంటున్న సమస్యలు సవాళ్లను ఎదుర్కోవడం ఎలా అనే అంశంపై ప్రేరణాత్మక సందేశ కార్యక్రమం పాఠ శాల ప్రధానోపాధ్యాయిని కొనతం పద్మలత అధ్యక్ష తన పోలీస్ శాఖలో సిటీ స్పెషల్ బ్రాంచ్ లో సబ్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తూ పోలీస్ శాఖ వారి జాగృతి కళాబృందం వ్యవస్థాపకులు సామాజిక సమస్యలపై ప్రజల్లో ఎన్నో వేల కార్యక్రమాల పాటల ద్వారా చైతన్యం కలిగించిన రావెళ్ళ రామారావు చే నిర్వ హించబడినది. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ కౌమార దశలో పిల్లలనుండి పెద్దల దశకు మారే ముఖ్యమైన సమయంలో విద్యార్థులు చాలా జాగ్రత్తగా వ్యవహరిస్తూ జీవితాన్ని చక్కటి మార్గంలో మలుచు కోవాలని సూచించారు. సెల్ ఫోన్ తో ఈ రోజులలో చాలా మోసాలు, చెడు జరుగు తున్నాయి. సెల్ఫోన్ ను ఎలా నైనా ఉపయోగించుకో వచ్చు వాటిని మన అభివృద్ధికి దోహదపడే విధంగా వాడుకోవాలి కానీ సోషల్ మీడియా ఫేస్బుక్లని ఇంస్టాగ్రామ్ అని రీల్స్ అని వీడియో గేమ్స్ అని మొద లగు వాటికి ఉపయోగించి సమయాన్ని వృధా చేసు కోవద్దని సూచించారు. గ్రామీణ వాతావరణం లో తల్లిదండ్రులు ఎంతో కష్టపడి అహరహం కష్టించి వారి పిల్లలు వృద్ధి లోకి రావాలని ఆశపడితే విద్యా ర్థులు చెడు మార్గంలో ప్రయాణించి తల్లిదండ్రులు తలదిం చుకునే విధంగా వ్యవహరించ వలదని సూచించారు ఎంత కష్టం వచ్చినా ధైర్యంగా ఎదుర్కో వాలి కానీ చిన్న చిన్న కష్టా లకు కృంగిపోయి ఆత్మహ త్యలు చేసుకోవద్దని సూచించారు ఈనాడు మనం పెద్దపెద్ద మేధావులు అనుకునేటువంటి వాళ్ళు ఒక నాడు ఓడి గెలిచిన వారే అని తెలుపుతూ ప్రేరణాత్మక మైనటువంటి సందేశం ఇచ్చారు తల్లి తండ్రి గురువు లను గౌరవిస్తూ నైతిక విలువలు పెంపొందించుకొని దేశం గర్వపడే విధంగా భావిభారత పౌరులుగా తయారు కావాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామ్ రెడ్డి వివిఆర్ ఆచార్య శ్యాంసుందర్ శ్రీదేవి అనితరాణి నాగరాజు ఉషా రాణి శివకృష్ణ రాజు వీరస్వామి తదితరులు పాల్గొన్నారు

## గ్రామ ప్రజలకు వేసవిలో త్రాగు నీటిని అందించడమే మా లక్ష్యం

- **మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి**



**రాయపర్తి మార్చి 6 ప్రజా జ్యోతి** ప్రజల దాహార్తి తీర్చడమే తన లక్ష్య మని గ్రామ సర్పంచ్ గారే స్వయేంద్ర బిక్షపతి అన్నారు. శుక్ర వారం రాయపర్తి మండల కేంద్రం లోని గుబ్బడి తండా ప్రజలు మంచినీటి కోసం ఇబ్బంది పడు తున్నామని మా తండా వాసుల కోసం మంచినీటి బోరు వేయిం చాలని సర్పంచ్ ని కోరగా రాబోయే ఎండాకాలం లో మంచి నీటి కోసం ఇబ్బంది పడకుండా ఉండాలని సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి శుక్రవారం తండా లో బోరు వేయించగా నీరు పడడంతో తండా ప్రజలు ఆనందం వ్యక్తం చేసి సర్పంచ్ కి కృతజ్ఞతలు తెలిపారు. ఉప సర్పంచ్ మచ్చ రమేష్, స్థానిక నాయకులు, బిల్ కలెక్టర్ రామచంద్రయ్య, తండాప్రజలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రూ. 30 వేల ఆర్థిక సహాయం అందజేత

- **ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసర రాజు**



**రాయపర్తి మార్చి 6 ప్రజా జ్యోతి** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం తిరుమ లయ్య పల్లి గ్రామంలోఇటీవలఅనారోగ్యంతో మృతి చెందిన చిక్కుడు సంధ్యా రాణికి ముదిరాజ్ మహాసభల రాష్ట్ర కార్యవర్గం నుండి ముదిరాజ్ కుల బాంధ వులు హాజరై ముద్రబోయిన వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పెసర రాజు సహకా రంతో 30 వేల రూపాయల ఫిక్స్ డిపాజిట్ పోస్ట్ ఆఫీస్ లో చేయడానికి ఏర్పాటు చేశారు. అలాగే ప్రమాదవశాత్తు మరణించిన అన్నెపు అంజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి 3,000 రూపాయల ఆర్థిక సహా యాన్ని అందించిన పెసర రాజు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభల మండల కార్యవర్గం సభ్యులు జిల్లా కార్యవర్గం సభ్యులు ముదిరాజ్ పెద్దలు తది తరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేత..

- **-బాధిత కుటుంబాలను పరామర్శించిన బీజేపీ స్టేట్ కౌన్సిల్ మెంబర్ గట్టికొప్పల రాంబాబు**




**సంగెం, గీసుగొండ, మార్చి06 (ప్రజాజ్యోతి):** గీసుకొండ మండలంలోని 16వ డివిజన్ లోని ధర్మారం గ్రామంలో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన కుటుంబ సభ్యులను శుక్ర వారం రోజున బిజెపి రాష్ట్ర కాన్సిల్ మెంబర్ గట్టికొప్పుల రాంబాబు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసి వారికి మనోధైర్యం కల్పించి రాబోయే రోజుల్లో అన్ని రకా లుగా వారికి అండగా ఉంటా మని అర్హులైన కుటుంబాలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ద్వారా కూడా అన్ని విధాల సహాయ సహకారాలు అందించేందుకు బిజెపి పార్టీ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో 16వ డివి జన్ అధ్యక్షులు జాలిగాపు ప్రసన్న రాంప్రసాద్,సంకతాల శ్రీనివాస్,విజయ్,బి క్షపతి,డి కర్ణాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతాం - సర్పంచ్ పంకెన



**పలిమెల మార్చ్ 06 (ప్రజా జ్యోతి)** ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పంకెన గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీ గా తీర్చిదిద్దుతామని సర్పంచ్ పాగె వైకుంఠం ఒక ప్రకటనలో అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా చేపడుతున్న 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం ఆధ్వర్యంలో ఎంపీ యుపిఎస్ పాఠ శాల మరియు అంగన్ వాడి కేంద్రాలలో గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి పారిశుద్ధ్య కార్యక్రమాలలో బాగంగా పాఠశాల, అంగన్వాడీ సెంటర్ల పరిసరా లను శుభ్రం చేసి వేసవి కాలం కావడం తో చెట్లకు నీళ్లు పోశారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామ పంచాయతీ గా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పారిశుధ్య పనులపై దృష్టి సాధించామని గ్రామాన్ని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని ఎక్కడ పారి శుధ్య సమస్య ఉన్న అక్కడ పారిశుధ్య పనులు నిర్వహించి ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూస్తామని అందుకు మా పాలక వర్గానికి అన్ని రకాలుగా సహ కరిస్థామని ప్రజలకు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో పంకెన గ్రామ సర్పంచ్ పాగె వైకుంఠం, ఉపసర్పంచ్ మేకల రాజక్క, వార్డు సభ్యులు బొచ్చు తిరుపతి, పాగె సంతోష్ ఎండి దస్తగిరి, ఎంపీయుపిఎస్ ఇన్చార్జి హెచ్ఎం స్వప్న రాణి, ఉపాధ్యాయులు సంతోష్, అంగన్వాడీ టీచర్ పాగె నిర్మల, అంగ న్వాడీ సహాయకులు ఒద్ది సారక్క, గోసుల రాధిక, గ్రామస్తులు ఎర్ని తిరుపతి, దుర్గం అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది రామక్క, మహిమూద్, నాగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక ను విజయవంతం చేయాలి





**మంగపేట మార్చి6 ప్రజాజ్యోతి** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేప ట్టిన ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక ను అధికారులు సమన్వయంతో పనిచేసి విజ యవంతం చేయాలని ములుగు డిఎల్పిఓ శ్రీధర్ అన్నారు.శుక్రవారం మంగపేట మండల పరిషత్ కార్యాలయంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి బి.భద్రు నాయక్ అధ్వర్యంలో ప్రజా పాలన–ప్రగతి 99 రోజుల ప్రణాళికపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో భాగంగా శాఖల వారీగా చేయవలసిన ప్రణా ళికలు, చేయవలసిన పారిశుధ్యం, ఉపాధిహామీ, వేసవిలో నీటి ఎద్దడి, ప్రజా ఆరోగ్యం తదితర అంశాలపై సంబంధిత అధికారులకు తెలిపారు. ఈ సమావేశా నికి డిఎల్పిఓ శ్రీధర్, తహసీల్దార్ శ్రీ తోట రవీందర్, ఏఈ ఆర్డబ్లూఎస్ యాకన్న, డిఆర్ డిఓ డిపిఎమ్ సుజాత, మండల వ్యవసాయ అధికారి చేరాలు, ఐకేపి ఏపి ఎమ్ సత్యనారాయణ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్స్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, ఏపిఓ ఎన్ఆర్ఈజీఎస్ అంకూస్, ఎమ్ జిఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్ లు పాల్గొన్నారు.

## స్కూళ్లు,అంగన్వాడీ సెంటర్లను సందర్శించిన సర్పంచ్ మానస



**వెంకటాపురం,మార్చ్ 6 (ప్రజాజ్యోతి) :** ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఉప్పెడు వీరాపురం గ్రామపంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలు,అంగన్వాడీ సెంటర్లను శుక్రవారం సర్పంచ్ జజ్జరి మానస సందర్శించారు.విద్యార్థులకు,గర్భిణీ స్త్రీలకు ప్రభుత్వం అందించే పాలు,గుడ్లు,బాలామృతం,మధ్యాహ్న భోజనం సకాలంలో అందుతున్నాయా లేదా అని విద్యార్థులను,గర్భిణీ స్త్రీలను అడిగి తెలుసుకున్నారు.నాణ్యమైనటువంటి పోషక ఆహారాన్ని పిల్లలకు అందించాలని అన్నారు.ప్రైవేటు స్కూళ్లను మించి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు న్యాయమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.ఈనాటి పిల్లలే రేపటి దేశ పౌరులని ఈ దేశ భవిష్యత్తు విద్యార్థుల మీద ఆధారపడి ఉందని పిల్లలకు వివరించారు.పిల్లలను ప్రైవేట్ స్కూళ్లలో చేర్పించకుండా ప్రభుత్వ స్కూళ్లలోనే చేర్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులను కోరారు.పంచాయితీ పరిధిలోని కొన్ని గ్రామాల్లో అంగన్వాడి భవనాలు లేక పిల్లలకు ఇబ్బంది పడుతున్నారని అంగన్వాడీ టీచర్స్ సర్పంచ్ దృష్టికి తీసుకువచ్చారు.అంగన్వాడీలకు నూతన భవనాలకోసం సంబంధిత అధికారులతో మాట్లాడి తొందర్లోనే అంగన్వాడీ భవనాలు మంజూరయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ప్రశాంత్,సెక్రటరీ రాజు,నాయకులు రామకృష్ణ,నర్సింహులు పాల్గొన్నారు.

## అమెరికా ఎన్నారై ఉదారత

- **గ్రామ అభివృద్ధికి 2000 డాలర్లు భారీ విరాళం**



**ఏటూరు నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** సుదూర తీరాలైన అమెరికా లో స్థిరపడినా, తన పుట్టిన గడ్డను మరువకుండా ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ అభివృద్ధిలో భాగస్వామి అయ్యారు సర్పంచ్ శ కాకుల మర్రి శ్రీలత – లక్ష్మణ్ బాబు మేనకోడలు. (శుక్రవారం) ఆమె స్వయంగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి విచ్చేసి తన ఉదారతను చాటుకున్నారు.భారీ ఆర్థిక సాయం గ్రామ అభివృద్ధి పనుల నిమిత్తం ఆమె 2000 డాలర్ల (భారతీయ కరెన్సీలో సుమారు ₹1,83,400) భారీ విరాళాన్ని ప్రకటించారు. ఈ నిధులను ప్రధానంగా గ్రామంలోని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడేలా ప్రత్యేక మహిళా టాయిలెట్ల నిర్మాణం ఇతర పారిశుధ్య పనుల కోసం వెచ్చించనున్నారు. స్వయంగా అమెరికా నుండి స్వగ్రామానికి విచ్చేసిన ఆమె, శుక్రవారం స్వయంగా పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సమక్షంలో ఈ మొత్తాన్ని అందజేయడం విశేషం.సర్పంచ్ దంపతుల హర్షం తమ మేన కోడలు (మా అక్క కుమార్తె) విదేశాల్లో ఉన్నా, తాము చేస్తున్న గ్రామ సేవను చూసి స్ఫూర్తి పొంది ఇలా స్వయంగా వచ్చి సాయం అందించడం తమకెంతో గర్వకారణమని సర్పంచ్ కాకులమర్రి శ్రీలత – లక్ష్మణ్ బాబు ఆత్మీయంగా పేర్కొన్నారు.
పుట్టిన గడ్డపై మమకారంతో ఆమె చేసిన ఈ సాయం ఇతర ఎన్నారైలకు కూడా ఒక గొప్ప స్ఫూర్తిని నింపుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.
గ్రామ అభివృద్ధిలో భాగస్వామి అయిన తమ అమెరికా ఎన్నారై కోడలికి సర్పంచ్ దంపతులు, పంచాయతీ పాలకవర్గం ఏటూరునాగారం గ్రామ ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి , జాడి బోజారావు, వార్డు సభ్యులు ఉమ్మనేని రమేష్, కొండాయి చిన్ని, అంగాల వీరన్న, కాళ్ల రామకృష్ణ, రెడ్డి ప్రమీల, బిల్ కలెక్టర్ సుధాకర్, ఎస్.కె బాబా తదితరులు పాల్గొన్నారు

## ప్రతిపక్ష కౌన్సిలర్లు అవగాహన లేని మాటలు మాట్లాడడం సరైంది కాదు

- **- జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్**



**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** ములుగు జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ములుగు పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల బిక్షపతి ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా బానోత్ రవిచందర్ మాట్లాడుతూ.. మార్చి 6 గురువారం ములుగులో కొందరు ప్రతిపక్ష పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు అవగాహన లేని మాటలు మాట్లాడడం జరిగిందని,ఇది సరైంది కాదని అన్నారు.ములుగు మున్సిపాలిటీ అభివృద్ధి పనుల కోసం మంత్రి సీతక్క సహకారంతో గత ఏడాది సెప్టెంబర్ నెలలో రూ.15 కోట్ల రూపాయలు టెండర్లు వేయడానికి పిలిచినపుడు 2026 ఫిబ్రవరి నెలలో మొదటి వారం వరకు ములుగు మున్సిపాలిటీ ఎన్నికలు గాని,కౌన్సిలర్లు గాని లేరని అన్నారు. అప్పటికే అధికారులు టెండర్లను పిలవడం జరిగిందని,ఇటీవల గెలిచిన ప్రతిపక్ష పార్టీలకు చెందిన మున్సిపల్ కౌన్సిలర్లు అవగాహన లేని మాటలు మాట్లాడుతూ ప్రజల్లో చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు.గతంలో జరిగిన టెండర్ల ప్రక్రియను రద్దుచేసి మళ్ళీ కొత్త టెండర్లు వేయాలని ప్రతిపక్ష కౌన్సిలర్ల అనుమతి కావాలని కలెక్టర్ ను కోరడం వారి అవివేకాన్ని నిరూపిస్తుందని అన్నారు. మున్సిపాలిటీ ఎన్నికల కంటే ముందు మొదలైన టెండర్లకు ఇటీవల గెలుపొందిన కౌన్సిలర్లకు వాటి మీద ఎలాంటి సంబంధం లేదని, ఎలాంటి సంబంధం లేకుండా మాట్లాడుతున్నారని, ములుగు ప్రజలు వారి మీద ఎంతో నమ్మకంతో గెలిపించిన పరిజ్ఞానం లేని అవగాహన లేని మాటలు మాట్లాడుతూ చిల్లర కాకుండా చూసుకోవాలని సూచించారు.ములుగు అభివృద్ధి కోసం మంత్రి సీతక్క చేస్తున్న సహకారానికి మద్దతు ఇవ్వకుండా తప్పుడు మాటలు మాట్లాడుతూ చిల్లర కాకుండా ఉండాలని అన్నారు.ములుగు మున్సిపాలిటీ పరిధిలోని పనులకు నిధులు వచ్చినప్పుడు మున్సిపాలిటీ పరిధిలో పనులు జరుగుతాయి తప్ప వేరే మండలాల్లో జరుగవు అంతే తప్ప ఏదో అడ్డుపడాలని అవగాహన లేని వారు అనవసరంగా చిల్లర మాటలు మాట్లాడుతూ ప్రజల్లో తప్పుడు సంకేతాలు ఇవ్వకుండా మర్యాదను కాపాడుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు,సీనియర్ నాయకులు,కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిలర్లు,మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లైన్మెన్లకు ఘన సన్మానం..

- **-ఎండలు వానలు తుఫానులు తేడా లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్ల పాత్ర కీలకం**
- **-విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహాన్ వరంగల్ సర్కిల్ ఎస్ఈ గౌతమ్ రెడ్డి**



**సంగెం,మార్చి06(ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని విద్యుత్ ఉపకేంద్రం వద్ద లైన్మెన్ దివాస్ సందర్భంగా విద్యుత్ శాఖలో సేవలందిస్తున్న లైన్మెన్లకు ఘన సన్మానం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాపులకనపర్తి సబ్ డివిజన్ ఏడీఈ బి.రవి పాల్గొని లైన్మెన్ల సేవలను కొనియాడారు.ఎండలు,వానలు,తుఫానులు అనే తేడా లేకుండా ప్రజలకు నిరంతర విద్యుత్ సరఫరా అందించడంలో లైన్మెన్లు కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ రాజ్ చౌహాన్,వరంగల్ సర్కిల్ ఎస్ఈ గౌతమ్ రెడ్డి వరంగల్ రూరల్ డివిజన్ డిఈ దానయ్య పాల్గొన్నారు.ఈ సందర్భంగా వరంగల్ రూరల్ డివిజన్ డిఈ దానయ్య మాట్లాడుతూ...ఫీల్డ్ స్టాఫ్ అందరు సంస్థకి వెన్నుముక అని,అందరు కూడా ఎల్లప్పుడూ ఫీల్డ్ లో ఎర్త్ డిఛార్జ్ రాడ్ వాడుతు పని ప్రారంభించలని గుర్తు చేశారు.అదేవిదంగా వరంగల్ సర్కిల్ ఎస్ఈ గౌతమ్ రెడ్డి మాట్లాడుతూ..ఫీల్డ్ స్టాఫ్ తప్పనిసరిగా ఎల్ సి అప్ ద్వారా అప్రూవల్ తీసుకోని జాగ్రత్తగా పని చేయాలని గుర్తు చేశారు.వినియోగదరులందరి సమస్యలు సత్వరమే పరిష్కరించాలని సూచించారు.సిఈ రాజ్ చౌహాన్ మాట్లాడుతూ..ఫీల్డ్ స్టాఫ్ అందరికి శుభాకాంక్షలు తెలియచేస్తు అందరు సేఫ్టీ పాటిస్తూ వచ్చే వేసవిని దృష్టిలో లోడ్ కి అనుగుణంగా ఫీల్డ్ లో జాగ్రత్తలు పాటిస్తూ పని చేయాలని గుర్తుకు చేశారు.ఈ కార్యక్రమంలొ సంగెం ఏఈ నమ్రత,కనపర్తి ఏఈ అశ్విన్ కుమార్,సబ్ డివిజన్ సబ్ ఇంజనిర్ కరుణాకర్ ఓ ఎమ్ స్టాఫ్,ఆన్ మాన్ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు

## డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ 12 శాతం వడ్డీని ఎత్తివేయాలి

- **- కేసులు పెడుతారనే భయంతో ఆత్మహత్య చేసుకున్న తనుకు స్వప్న కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి**
- **- రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్**





**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజా జ్యోతి):** డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన 25% పెనాల్టీతో పాటు 12 శాతం వడ్డీని ప్రభుత్వం ఎత్తివేయాలని రైస్ మిల్లర్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షుడు బాదం ప్రవీణ్ అన్నారు. డిఫాల్ట్ లిస్టులో ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు కేసులు పెడతారని భయంతో కరీంనగర్ జిల్లా కేశవపట్నం బాలాజీ ఇండస్ట్రీస్ యజమాని తనుకు సురేష్ భార్య తనుకు స్వప్న శుక్రవారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడి మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న బాదం ప్రవీణ్ వెంటనే కరీంనగర్ చేరుకొని స్వప్న మృతదేహానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు.అనంతరం స్వప్న ఆత్మహత్యకు గల కారణాలను కుటుంబ సభ్యుల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూ.. డిఫాల్ట్ లిస్టు లో తమ రైస్ మిల్లు ఉన్న నేపథ్యంలో సివిల్ సప్లై అధికారులు,ప్రభుత్వం తమపై కేసులు పెడతారని భయంతో స్వప్న ఆత్మహత్య చేసుకొని మృతి చెందడం బాధాకరమని అన్నారు. స్వప్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన సందర్భంగా భగవంతుని వేడుకున్నారు.గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలను కాంగ్రెస్ ప్రభుత్వం మార్చినట్లుగా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటున్న రైస్ మిల్లర్ వ్యవస్థపై ప్రభుత్వం పెద్ద మనసు చేసుకొని డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25% పెనాల్టీతోపాటు 12 శాతం వడ్డీని ఎత్తివేయాలని ఆయన కోరారు.ఉరిశిక్ష పడిన ఖైదీకి సైతం క్షమాభిక్ష పెడుతున్న ప్రజాస్వామ్య పాలనలో ఉన్నామని,ఎన్నో చట్టవ్యతిరేక కార్యకలాపాలు నిర్వహించిన నక్సలైట్లకు పునరావాసం పేరుతో కోట్లాది రూపాయలు ఇస్తున్న ప్రభుత్వం రైతులకు ప్రభుత్వానికి వారిదిగా ఉండే మిల్లర్లపై ఇంత కఠిన వైఖరిని ప్రదర్శిస్తుందని ,ఇప్పటికైనా డిఫాల్ట్ రైస్ మిల్లర్లపై విధించిన ఆంక్షలను ఎత్తివేయాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షుడు గోనెల రవీందర్,కార్యదర్శి సత్యనారాయణ,ములుగు జిల్లా రైస్ మిల్లర్లు రామిని శ్రవణ్ కుమార్,శ్రీరాములు పాల్గొన్నారు.

# ఏటూరునాగారంలో 'ప్రజా పాలన - ప్రగతి పాలన' ప్రారంభం



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం ప్రజా పాలన 99 రోజుల ప్రత్యేక కార్యచరణను సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ఆవిష్కరించారు. ఏటూరునాగారం మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం "ప్రజా పాలన – ప్రగతి పాలన" కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత, పంచాయతీ కార్యదర్శి రమాదేవి సమక్షంలో ప్రారంభించారు. రాబోయే 99 రోజుల పాటు నిరంతరాయంగా సాగే ఈ ప్రత్యేక ప్రణాళిక ద్వారా మన ఏటూరునాగారాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యమని వారు ప్రకటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, ముఖ్యంగా ముంచుకొస్తున్న ఎండాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామ ప్రజలకు మంచినీటి ఇబ్బంది కలగకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.వేసవి మంచినీటి సరఫరా ఎండాకాలంలో ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందేలా చూడటం, పైపులైన్ల మరమ్మతులు బోర్ల నిర్వహణను నిరంతరం పర్యవేక్షించడం.లైబ్రరీ & స్కూళ్ల అభివృద్ధి విద్యార్థుల జ్ఞాన వికాసం కోసం గ్రంథాలయాన్ని ఆధునీకరించడం, పాఠశాలల్లో మౌలిక వసతులు మరియు పరిశుభ్రమైన వాతావరణాన్ని కల్పించడం. ప్రజా సమస్యల పరిష్కారం పంచాయతీ కార్యదర్శి ఆధ్వర్యంలో కార్యాలయ సేవలను మరింత వేగవంతం చేయడం. పారిశుధ్య నిర్వహణ ఉపసర్పంచ్ పర్యవేక్షణలో డ్రైనేజీల పూడిక తీత, వీధుల శుభ్రత మరియు పచ్చదనాన్ని పెంపొందించడం. సర్పంచ్ కాకులమర్రి శ్రీలత ప్రత్యేక విన్నపం ప్రజలారా, మీకేవైనా గ్రామ సమస్యలు ఉన్నా, పూర్తి కాని పనులు ఉన్నా మా దృష్టికి తీసుకురండి. మేము ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటాము. మీ సమస్యల పరిష్కారం కోసం గ్రామపంచాయతీని సంప్రదించి, మాతో కాంటాక్ట్‌లో ఉండి మీ పనులను పూర్తి చేయించుకోగలరు. మీ సహకారంతోనే మన ఏటూరునాగారం అభివృద్ధి సాధ్యం." ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది.గ్రామ పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మద్దతును తెలిపారూ

# రాయపర్తి మండలాన్ని పారిశుద్ధ్య రహిత గ్రామంగా తీర్చిదిద్దుకోవాలి

- గ్రామ సర్పంచులకు కార్యదర్శులకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక పై అవగాహన
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఎంపీడీవో జి. కిషన్



**రాయపర్తి మార్చి 6 ప్రజా జ్యోతి** రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీలను పారిశుద్ధ్యరహిత గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి కిషన్ అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన 99 రోజుల కార్య చరణ ప్రణాళిక ప్రజా పాలన _ప్రగతి ప్రణాళిక కార్యక్రమం పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి నుండి మార్చి 15 వరకు గ్రామాలలో 10 రోజులు మండలంలోని గ్రామాలలో ప్రత్యేక పారిశుద్ధ్య పనులు, రోడ్ల శుభ్రత, డ్రైనేజీల పూడికతీత, పెండింగ్ సమస్యల పరిష్కారం, పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం వంటి కార్యక్రమాలు చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కిషన్, ఈ ఈ ఓ పి ఆర్ ఆర్ డి ప్రకాష్, మిషన్ భగీరథ ఏఈ అనూష,రవళి 40 గ్రామాల సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామగ్రి పంపిణీ..!



**సంగెం / గీసుకొండ,మార్చి06(ప్రజాజ్యోతి):** పదవతరగతి వార్షిక పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ రాజీవ్ యూత్ అసోసియేషన్ అధ్యక్షులు వేల్పుల సురేష్ యాదవ్ ఆధ్వర్యంలో సామాజిక సేవా కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ మేరకు మచ్చాపూర్ జిల్లా పరిషత్ హై స్కూల్ లో పదవతరగతి చదువుతున్న విద్యార్థులకు అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం పరీక్షలకు ఎగ్జామ్ ప్యాడ్లు,పెన్నులు,పెన్సిళ్లు,ఇతర ఉపకరణాలను అందజేశారు.ఈ సందర్భంగా రాజీవ్ యూత్ అధ్యక్షులు వేల్పుల సురేష్ యాదవ్ మాట్లాడుతూ..విద్యార్థులు క్రమశిక్షణతో చదివి పాఠశాలకు,గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు.పరీక్షల సమయంలో విద్యార్థులకు నైతిక మద్దతునిచ్చే ఉద్దేశంతోనే ఈ చిన్న కానుకను అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు.తమకు బాసటగా నిలుస్తున్న అసోసియేషన్ సభ్యులకు విద్యార్థులు,వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఇదే పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న వరుణ్ సందేశ్ ఇటీవల నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలలో అద్భుత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.జిల్లా స్థాయిలో జరిగిన 1000 మీటర్ల పరుగు పందెంలో వరుణ్ సందేశ్ మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని తన సత్తా చాటారు.వరుణ్ సందేశ్ సాధించిన ఈ విజయానికి గుర్తింపుగా,రాజీవ్ యూత్ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సన్మానించి,నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గీసుకొండ మండల విద్యశాఖ అధికారి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు యస్ రవీందర్,కరుణ కుమారి,గ్రామస్తులు లక్కర్స్ రవి కుమార్,ఎరుకొండ వాసుదేవుడు యూత్ సభ్యులు గటికే నాగరాజు,పెరుమాండ్ల ప్రవీణ్,నమిండ్ల రవి,పత్తిపాక రఘు,మిథున్ చక్రవర్తి,కునూరు సాయి,బొల్లి ప్రభాకర్,కొల సునీల్,ఉపాధ్యాయులు వి.పద్మజ అన్నపూర్ణ,తిరుపతి రెడ్డి,సంపత్,సురేఖ,సౌందర్య,పీడీ రాజు,గ్రామస్థులు పాల్గొన్నారు

# ముమ్మరంగా సైడ్ కాలువల పూడికతీత పనులు

- సర్పంచ్ కాకులమర్రి శ్రీలత



**ఏటూరునాగారం, మార్చి 06 ప్రజా జ్యోతి** ఏటూరు నాగారం మండల కేంద్రంలో క్షేత్రస్థాయిలో డ్రైనేజీ గుంతల్లోకి దిగి మరీ సమస్యల మూలాలను ఏటూరునాగారం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ కాకులమర్రి శ్రీలత పరిశీలించారు . మురుగునీరు ఎక్కడికక్కడ నిలిచిపోయి దోమలు, అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉండటంతో, నేడు ఆమె స్వయంగా వీధుల్లో పర్యటించి డ్రైనేజీలను తనిఖీ చేశారు. పూడికతీత పనులు డ్రైనేజీల్లో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను, మట్టిని వెంటనే తొలగించాలని పారిశుధ్య కార్మికులను ఆదేశించారు. ప్రజలకు విజ్ఞప్తి డ్రైనేజీల్లో ప్లాస్టిక్ కవర్లు, చెత్త వేయవద్దని, అది నీటి ప్రవాహానికి అడ్డంకిగా మారుతోందని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. నిరంతర పర్యవేక్షణ పారిశుధ్యం విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించేది లేదని, ప్రతి వీధిలో డ్రైనేజీలు సాఫీగా సాగేలా చూడాలని సిబ్బందికి స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.మన ఊరు – మన ఆరోగ్యం. పరిసరాలు శుభ్రంగా ఉంటేనే రోగాలు రావు. డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచడంలో ప్రజల సహకారం కూడా చాలా అవసరం. అని వారు ప్రజలను కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# నేరాలను నియంత్రించాలి

- మండల కాంగ్రెస్ నాయకులు



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** శాంతి భద్రతలు కాపాడుతూ నేరాలను నియంత్రించాలి, ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇర్సవడ్ల వెంకన్న. గుడ్ల దేవేందర్.చిటమట రఘు. చెన్నూరు బాలరాజు అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం ఏటూర్ నాగారం ఏఎస్పీ మనన్ బట్ ఐపీఎస్ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సన్మానించారు. ఏటూరునాగారం పోలీస్ స్టేషన్ పరిధిలో నూతనంగా ఎస్.ఐ గా మహేష్ బాధ్యత లు స్వీకరించడం తో ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువ తో సన్మానించారు. నేరాలను నియంత్రించాలి, ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల భద్రతను కాపాడాలని, ప్రజల సహకారం తీసుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# సమ్మక్క గుడిని మరింత అభివృద్ధి చేస్తా

- కుంజా సూర్య



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజాజ్యోతి** మండలంలోని బుట్టాయిగూడెం గ్రామంలో ఉన్నటువంటి సమ్మక్క సారాలమ్మలను దర్శించుకొని గుడిని పరిశీలించి గుడి చుట్టూ గ్రావెల్ వర్క్ మట్టి రోడ్డు పోయడం జరిగింది అతి తొందరలోనే గుడి చుట్టూ సీసీ రోడ్స్ పోసి గుడిని అంగరంగ వైభవంగా తీర్చి దిద్ది అదిక సంఖ్యలో భక్తులు వచ్చేలా అన్ని ఏర్పాట్లు చేస్తామని హామీ ఇచ్చారు సర్పంచ్ గెలిచినా వెంటనే బోరు దింపడం జరిగింది ఇప్పుడు గ్రావెల్ వర్క్ మట్టి రోడ్డు పోయడం జరిగింది గుడికి కావలసిన అభివృద్ధి అన్ని రంగల్లో ముందుండి మంత్రివర్యులు సీతక్క దృష్టికి తీసుకెళ్లి రోడ్లు కానీ త్రాగునీరు భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అతిక సంఖ్యలో భక్తులు వచ్చి గుడిని దర్శించుకునేల మరింత గుడిని అభివృద్ధి చేస్తా అని సూర్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం కన్నాయిగూడెం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా, స్థానిక సర్పంచ్ మండల ఇంచార్జి జాడి రాంబాబు, ,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బోట నాగేష్, బీసీ సెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేష్, బీసీ జేఏసీ అధ్యక్షులు ముదురుకొల్లా బిక్షపతి, మండల సోషల్ మీడియా ఇంచార్జి మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ గాందర్ల నర్సింగరావు, మండల కాంగ్రేస్ నాయకులు పల్లా లచ్చబాబు, చిట్యాల అరుణ్ కుమార్, వార్డు మెంబెర్ కుమ్మరి కుమార్, యూత్ నాయకులు జాడి హరీష్, సమ్మక్క దేవర బాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు

## ఎక్సైజ్ శాఖలో అవినీతి జలగలు

- అక్రమ మద్యం దందాకు అండ ఎవరూ ?



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** జిల్లాలో అక్రమ మద్యం గుడుంబా తయారీ, విక్రయాలను అరికట్టాల్సిన ఎక్సైజ్ శాఖలోనే అవినీతి జలగలు పెరుగుతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అక్రమ మద్యం వ్యాపారాన్ని పూర్తిగా నిర్మూలించాల్సిన బాధ్యత ఉన్న అధికారులు కొందరు సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ, వ్యాపారులకు పరోక్షంగా అండగా నిలుస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. పలు గ్రామాల్లో అక్రమ మద్యం గుడుంబా తయారీ, విక్రయాలు బహిరంగంగానే కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడం ప్రజల్లో అనుమానాలకు తావిస్తోంది. నెలసరి వసూళ్లకు అలవాటు పడి అధికారులు కొందరు సిబ్బంది చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చూపుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. క్రింద స్థాయి నుంచి ఉన్నత స్థాయి అధికారుల వరకు ప్రతి నెల ముడుపులు ముట్ట చెప్పి అక్రమ మద్యం. గుడుంబా దందా జోరుగా సాగుతుంది ప్రజలు ఆరోపణలు చేస్తున్నారూ. అక్రమ మద్యం కారణంగా పేద కుటుంబాలు ఆర్థికంగా, ఆరోగ్యపరంగా తీవ్ర నష్టాలు చవిచూస్తున్నాయి. అయినప్పటికీ దీనిని అరికట్టాల్సిన శాఖలోనే అవినీతి పెరుగుతుండటంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఉన్నతాధికారులు స్పందించి ఎక్సైజ్ శాఖలో జరుగుతున్న అవకతవకలను విచారించి, అక్రమాలకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ మద్యం నిర్మూలనకు కఠిన చర్యలు తీసుకుంటేనే గ్రామాల్లో శాంతి, భద్రత నెలకొంటుందని వారు అభిప్రాయపడుతున్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులు ఐన వేళ

- నాయకత్వ లక్షణాలు అలవర్చుకోండి
- మండల విద్యా శాఖ అధికారి మల్లయ్య




**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం మండలంలోని రాంనగర్ మండల ప్రాథమిక పాఠశాలలో "స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించడం జరిగింది. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండి ప్రవీణ్ మాట్లాడుతూ విద్యార్థులకు నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ వంటి విలువలను నేర్పడానికి ఈ కార్యక్రమం నిర్వహించామని తెలియజేశారు. పాఠశాలలో ఉపాధ్యాయుల స్థానంలో విద్యార్థులే బాధ్యతలు తీసుకొని పాఠశాల నిర్వహణను, తోటి విద్యార్థులకు పాఠ్యాంశాల బోధన చేశారన్నారు. స్వయం పరిపాలన దినోత్సవం అనగా ఒక రోజు పాటు పాఠశాల నిర్వహణలో విద్యార్థులు పాల్గొనే రోజు. శుక్రవారం విద్యార్థులు మండల విద్యాశాఖ అధికారిగా, ప్రధానోపాధ్యాయుడుగా, ఉపాధ్యాయులుగా వివిధ పాత్రలు పోషించారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మండల విద్యాశాఖ అధికారి కొయ్యడ మల్లయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు బాధ్యత, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ మ సమయపాలన వంటివి నేర్పడానికి పాఠశాలలో నిర్వహించే "స్వయం పరిపాలన దినోత్సవం" లాంటి కార్యక్రమాలు దోహద పడతాయని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రసంగాలు,పాటలతో కార్యక్రమాన్ని నిర్వహించారు. రాంనగర్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో నాయకత్వం, బాధ్యత, క్రమశిక్షణ వంటి విలువలను పెంచే కార్యక్రమం నిర్వహించడం అభినందనీయం అని మండల విద్యాశాఖ అధికారి కోయడ మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంచర్ల టవివీర భద్రం, అంగన్వాడీ సెంటర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 12వ వార్డులో వీధి లైట్ల ఏర్పాటు

- ప్రజల సమస్యకు వెంటనే స్పందించిన వార్డ్ మెంబర్ కృష్ణవేణి



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** ఏటూర్ నాగారం నాగారం మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోని 12వ వార్డులో ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు వార్డ్ మెంబర్ కృష్ణవేణి రామకృష్ణ చురుకుగా చర్యలు చేపట్టారు. వార్డులోని మానస పల్లి వీధిలో స్ట్రీట్ లైట్లు లేకపోవడంతో రాత్రి వేళల్లో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానికులు వార్డ్ మెంబర్ దృష్టికి తీసుకెళ్లగా, వారు వెంటనే స్పందించి గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి అక్కడ కొత్త వీధి లైట్లు ఏర్పాటు చేయించారు. దీంతో ఆ ప్రాంతంలో నివసిస్తున్న ప్రజలకు రాత్రి వేళల్లో వెలుతురు లభించి, భద్రతతో పాటు సౌకర్యం కూడా కలిగింది. ఈ సందర్భంగా స్థానిక ప్రజలు వార్డ్ మెంబర్ కి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమాదేవి కి సిబ్బందికి కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సమస్యలను తెలుసుకొని తక్షణమే పరిష్కారం చూపుతున్న వారి సేవాభావాన్ని గ్రామస్తులు ప్రశంసించారు. అలాగే భవిష్యత్తులో కూడా వార్డులోని ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని వార్డ్ మెంబర్ కృష్ణవేణి తెలిపారు.

## ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయాలని నేతల పిలుపు.





**వర్ధన్నపేట, మార్చి 6, ప్రజా జ్యోతి** హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర మరియు జిల్లా కార్యవర్గ సమావేశం శుక్రవారం నిర్వహించబడింది. ఈ సమావేశానికి వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూళ్ల రవి హాజరై పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎస్సీ సెల్ జాతీయ అధ్యక్షుడు గౌతమ్ రాజ్ పాల్ మరియు రాష్ట్ర అధ్యక్షుడు, మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ విభాగాన్ని మరింత బలోపేతం చేయడంతో పాటు పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లి ప్రజల్లో పార్టీ ప్రభావాన్ని పెంచాలని సూచించారు. అదేవిధంగా సమావేశానికి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం కూడా హాజరై మాట్లాడారు. రాబోయే వార్షిక బడ్జెట్‌లో ఎస్సీ వర్గాల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రభుత్వం అధిక నిధులు కేటాయించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధి కోసం పార్టీ నాయకులు సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారంలో ముందుండాలని నాయకులు పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల నుంచి వచ్చిన ఎస్సీ విభాగ నాయకులు కూడా సమావేశంలో పాల్గొన్నారు.

## 300 కిలోలపటికి,100 కిలోల బెల్లం నాటు సారా పట్టివేత

- -సిఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు



**నర్సంపేట మార్చి 6 (ప్రజా జ్యోతి )** నర్సంపేట మండలంలో నాటుసార ముడి సరుకును పెద్ద మొత్తంలో ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. నియోజకవర్గంలో నాటుసారా నియంత్రణ కోసం ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక కార్యాచరణ రూపొందించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో నర్సంపేట ఎక్సైజ్ సీఐ నరేష్ రెడ్డి ఆధ్వర్యంలో విస్తృత దాడులు చేపడుతున్నారు. ముడి సరుకు రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో విశ్వసనీయ సమాచారంతో నర్సంపేట మండలం ముత్తోజిపేట గ్రామం దగ్గరలో వాహన తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా ఉన్న ఓ టాటా విస్టా కారులో తనిఖీలు చేశారు. అందులో 300 కిలోల పటిక, 100 కేజీల బెల్లం, ఐదు లీటర్ల నాటుసారను గుర్తించారు" "ముడి సరుకును,టాటా విస్టా వాహనం సహా మొబైల్ ఫోన్ ను స్వాధీనం చేసుకున్నట్లు సీఐ తెలిపారు. ఈ తనిఖీల్లో ఎస్సై శార్వాణి సహా సిబ్బంది పాల్గొన్నారు."

## ఇందిరమ్మ ఇండ్లకు ముగ్గులు పోసుకున్న లబ్ధిదారులు – పనులను పరిశీలించిన ఏ ఈ



**కాళేశ్వరం మార్చి 06: (ప్రజాజ్యోతి )** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. లబ్ధిదారులు శుక్రవారం తమ ఇళ్ల స్థలాల్లో ముగ్గులు పోసుకొని పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా హౌసింగ్ ఏ ఈ సందీప్ నిర్మాణ పనులను పరిశీలించారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం ఇళ్లను నిర్మించుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎల్పుల సరిత, ఉపసర్పంచ్ లచ్చిరెడ్డి, గ్రామ కార్యదర్శి స్వాతి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే దొంతి చొరవ

- ఎల్లయగూడెంలో విద్యుత్ స్తంభాల ఏర్పాటు.



**చెన్నారావుపేట మార్చ్ 6 ( ప్రజా జ్యోతి)** ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో చెన్నారావుపేట మండలంలోని ఎల్లయగూడెంలో నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేశారు. గ్రామ పరిధిలోని ఎస్సీ కాలనీ నుండి పోచమ్మ గుడి వరకు, అంగడి బక్కయ్య ఇంటి నుండి పెద్దమ్మ గుడి వరకు, అలాగే మాధవ నగర్ కాలనీలో మగ్గిడిసాంబయ్య ఇంటి వద్ద నుండి పోచమ్మ తల్లి గుడి వరకు ఈ స్తంభాలను అమర్చారు.గ్రామంలో విద్యుత్ సమస్యను పరిష్కరించాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరగా, ఎమ్మెల్యే తక్షణమే స్పందించి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యను త్వరితగతిన పరిష్కరించిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జినుకల కనకమల్లు, గ్రామ పార్టీ అధ్యక్షుడు బాసబోయిన రమేష్, ఉపసర్పంచ్ పానుగంటి కొమురయ్య, మంద జనార్దన్, వార్డు సభ్యులు వీరభద్రయ్య, స్వరూప ప్రభాకర్, స్వరూప లక్ష్మీ నర్సు తదితరులు పాల్గొన్నారు.

# గుట్టు చప్పుడు కాకుండా కోట్లాది రూపాయల దొంగ బంగారాన్ని చలామణి చేస్తున్న ఆ వ్యక్తి ఎవరూ?

- బంగారం దందా సోషల్ మీడియాలో వైరల్
- గత కొని నెలల క్రితం కోమటపల్లి కి చెందిన గుప్త నిధుల ముఠా తవ్వకాలలో బయట పడ్డ బంగారం ఏమైంది?
- దొంగలకు కొమ్ము కాస్తున్నది ఎవరూ?



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** ఏటూరు నాగారం పట్టణానికి చెందిన ఒక బంగారం వ్యాపారి దొంగ బంగారాన్ని భారీ మొత్తంలో గత కొద్ది సంవత్సరాలుగా కొని మార్కెట్లో దందా చేస్తున్నట్లుగా సమాచారం? అంటూ శుక్రవారం సోషల్ మీడియా లో వైరల్ గా మారింది ఏ నోట విన్నా దొంగ బంగారం మాటే పది మంది గుడిన. చోట ప్రధాన చర్చ జరుగు తుంది. గత కొన్ని నెలల క్రితం కోమట పల్లి డ్రైవర్ ఇంకా కొంత మంది గుప్తా నిధులు దొరకడం తో ఏటూరు నాగారం మండల కేంద్రంలో జంపన్న వాగు పరిసర ప్రాంతాల్లోనీ స్మశాన వాటిక లో దాచి పెట్టినట్లు ప్రచారం జరిగింది. అట్టి బంగారం దొంగలు వాటాలు పంచుకున్నారు అనే ఆరోప ణలు ఉన్నాయి? అది మరిచి పోక ముందే మరల దొంగ బంగారం దందా సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. కోట్లాది రూపాయల దొంగ బంగారం, గుప్తా నిధుల లలో దొరికిన బంగారాన్ని తక్కువ రెట్లకు కొని మార్కెట్లో బంగారం నగలు రూపంలో మార్కెట్ ధరలకు అమ్మి సొమ్ము చేసు కోవటమే కాకుండా, వేరే షాప్ లో కూడా బంగారాన్ని అమ్ముతున్నట్లుగా సమాచారం. ఐదు సంవత్సరాలలోనే 10 కోట్లకు పైగా డబ్బులు వెచ్చించి ఏటూరు నాగారం తో పాటు, హనుమ కొండ లాంటి పట్టణాల్లో 8 కి పైగా ఇంటి స్థలాలు, అందులో 6 కు పైగా భారీ నిర్మాణాలు చేసినట్లు సమాచా రం.. భారీ మొత్తంలోనే వ్యవసాయ భూములు కూడా కొన్నట్లు సమా చారం గతంలో కూడా ఈ దొంగ బంగారం కొనుగోలు విషయంలో కే సు అయినట్లు కూడా తెలుస్తుంది. గు ట్టు చప్పుడు కాకుండా కోట్లాది రూపా యల దొంగ బంగారాన్ని చలామణి చేస్తున్న ఆ వ్యక్తి కి సంబంధించిన ఆధా రాలతో చట్ట ప్రకారం చర్యలు తీసుకో వాలని దొంగ బంగారం కొనుగోలు ను అక్రమ దందాను నిలుపుదల చే యాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం ద్వేయంగా ప్రభుత్వం 99రోజుల ప్రణాళిక

- రోహీర్ గ్రామంలో 'ప్రజా పాలన



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** ప్రజా సమస్యల పరిష్కారం ద్వేయంగా ప్రభుత్వం 99రోజుల ప్రణాళిక ఏర్పాటు చేయడం జరిగిందినీ రోహిర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కావిరి అర్జున్ అన్నారు. ఏటూర్ నాగారం మండలంలోని రోహిర్ గ్రామంలో 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 'గ్రామసభ సర్పంచ్ కావిరి అర్జున్ అధ్యక్షతన శుక్రవారం నిర్వహించారు. గ్రామ ప్రజలతో ముఖాముఖీ సమావేశం. ఏర్పాటు చేసి ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 99 రోజుల ప్రణాళిక యాక్షన్ ప్లాన్ పై వివరించారు గ్రామంలో పారిశుధ్య పనులను, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, విద్య,సీసీ రోడ్లు నిర్మాణం, అంగన్వాడీ భవనలు నిర్మాణం, మిషన్ భగీరథ ద్వారా త్రాగు నీరు, వైద్య పరీక్షలు, స్వచ్ఛధనం పచ్చదనం ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించారు.రానున్న ఎండాకాలం త్రాగు నీటి సమస్య లేకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామన్నారు.అదేవిధంగా ప్రజాపాలన పరిపాలన ప్రజల ముంగిటకు తీసుకెళ్లడమే లక్ష్యంగా పని చెయ్యాలని అధికారులతో,గ్రామ వార్డ్ సభ్యులతో అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి, హీరు నాయక్ ఉపసర్పంచ్,పోలీస్ అధికారులు, ఉపాధ్యాయులు,వైద్య సిబ్బంది, ఫారెస్ట్ అధికారులు,రెవిన్యూ అధికారులు,గ్రామ వార్డ్ సభ్యులు,యువకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నిధుల వరద కురిపిస్తున్న మంత్రి సీతక్క

- రెండున్నర కోట్ల రూ. నిధులతో మంజూరైన నూతన సి సి రోడ్డు పనులు ప్రారంభం



**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజా జ్యోతి** అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న ఏటూర్ నాగారం అభివృద్ధి అంటేనే సీతక్క అని మరో సారి నిరూపించుకున్నారు. ఇటీవల మంత్రి ధనసరి అనసూయ డాక్టర్ సీతక్క చొరవతో రెండున్నర కోట్ల రూ. నిధులతో మంజూరైన నూతన సైడ్ డ్రైనేజీ సీసీ రోడ్డు పనులను ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ములుగు నియోజకవర్గానికి నిధుల వరద కురిపిస్తున్న మంత్రి ధనసరి అనసూయ సీతక్క ముక్కెర లాలయ్య ఇంటి నుండి కరకట్ట వరకు సీసీ రోడ్ లేక కొన్ని ఏండ్లుగా ఇబ్బంది పడ్డ ఏటూరునాగారం ప్రజలు,మంత్రి సీతక్క చొరవతో మోక్షం లభించింది.వర్షం పడిందంటే చాలు రోడ్ల పైకి రావాలంటే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడేవాళ్ళమని మంత్రి సీతక్క సాయంతో సిసి రోడ్ & సైడ్ డ్రైనేజీలు మంజూరైనందుకు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు,ధన్యవాదాలు తెలుపుతున్న గ్రామస్తులు. మంత్రి సీతక్క కృషి వల్ల కాంట్రాక్టు వర్క్ లభించింది, నాణ్యతతో పనులను చేపడను సదరు కాంట్రాక్టర్ ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, ఆత్మ చైర్మన్ కర్ల అరుణ, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, వార్డ్ మెంబర్ నగవత్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై సమీక్ష



**చెన్నారావుపేట మార్చి 06 (ప్రజా జ్యోతి)** చెన్నారావుపేట మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని సర్పంచ్ లు మరియు పంచాయతీ కార్యదర్శులతో 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు.ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు... రాబోయే 99 రోజుల్లో చేపట్టాల్సిన పనులపై అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ.. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పన, పారిశుధ్యం మరియు అభివృద్ధి పనులను నిర్దేశించిన సమయం లోగా పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ప్రభుత్వ లక్ష్యాల సాధన కోసం అందరూ కలిసికట్టుగా పని చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎంపీడీవో, మండల పరిషత్ అధికారి ఎంపీఓ, ఆర్ డబ్ల్యూ ఎస్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఏ ఈ ఈ ఆర్ డబ్ల్యూ ఎస్, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్శులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మొక్కజొన్న పంటలో తెగుళ్లు... పర్వతగిరి రైతుల ఆవేదన



**పర్వతగిరి, మార్చి 06 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో మొక్కజొన్న పంటకు తెగుళ్లు సోకడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మొక్కజొన్న చేయితికొచ్చే సమయంలోనే పంటకు తెగుళ్లు ఏర్పడి పెద్ద ఎత్తున నష్టం వాటిల్లుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. పంట సాగులో పెట్టుబడులు పెరిగిన ఈ సమయంలో పంట నాశనం కావడంతో రైతులు ఆర్థికంగా నష్టపోతున్నామని తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులు వెంటనే పొలాలను పరిశీలించి తెగుళ్ల నివారణకు తగిన చర్యలు తీసుకోవడంతో పాటు రైతులకు సరైన సూచనలు ఇవ్వాలని కోరుతున్నారు. అధికారులు త్వరితగతిన స్పందించి రైతులకు సహాయం చేయాలని మండలంలోని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## అంగన్వాడీ సెంటర్లలో ఆరోగ్యలక్ష్మి పథకం పర్యవేక్షణ



**పర్వతగిరి, మార్చి 06 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండలం మోత్య తండా గ్రామ పంచాయతీ పరిధిలోని సిత్య తండా, మోత్య తండా అంగన్వాడీ కేంద్రాల్లో ఆరోగ్యలక్ష్మి అంగన్వాడీ స్థాయి పర్యవేక్షణ మరియు సహాయక కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ భూక్య నరేష్ మరియు కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్య పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందుతున్న ఆహారం నాణ్యతను పరిశీలించి, ఆహార పదార్థాల ఎక్స్పైరీ తేదీలను కూడా తనిఖీ చేశారు. గర్భిణీలు, బాలింతలు క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రానికి వచ్చి పోషకాహారం తీసుకోవాలని సర్పంచ్ సూచించారు. చిన్నారుల ఎదుగుదల దృష్ట్యా గ్రోత్ మానిటరింగ్ తప్పనిసరిగా చేయించుకోవాలని, అలాగే టైమ్ టేబుల్ ప్రకారం ప్రీ–స్కూల్ కార్యకలాపాలు నిర్వహించాలని అంగన్వాడీ సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు వి. స్వాతి, యం. సునీత, పంచాయితీ కార్యదర్శి జీటి రోహిత్, ఆశా వర్కర్ బి. లావణ్య, కమిటీ సభ్యులు, గర్భిణీలు, బాలింతలు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వడ్లకొండలో కారు, బైక్ ఢీ.. భార్యాభర్తలకు తీవ్ర గాయాలు





**పర్వతగిరి, మార్చి 06 (ప్రజాజ్యోతి)** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం వడ్లకొండ గ్రామ పరిధిలో శుక్రవారం రోడ్డు ప్రమాదం జరిగింది. టూ వీలర్‌ను కారు ఢీకొనడంతో పర్వతగిరికి చెందిన పెండ్యాల మురళి, స్వప్న దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు స్పందించి గాయపడిన వారిని వెంటనే వరంగల్‌లోని సంరక్ష ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అక్కడ వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వర్ధన్నపేట మున్సిపాలిటీలో ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక పై సమీక్ష సమావేశం.




**వర్ధన్నపేట, మార్చి 6, ప్రజా జ్యోతి** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ లో భాగంగా వర్ధన్నపేట మున్సిపాలిటీలోని 12 వార్డుల అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. మున్సిపాలిటీలోని వార్డుల్లో సైడ్ కాలువల శుభ్రపరిచే పనులు, ముళ్లపొదలను తొలగించడం, రోడ్ల శుభ్రత, దోమల నివారణ కోసం ఫాగ్గింగ్ నిర్వహించడం, తాగునీటి సరఫరా మరియు వీధి దీపాల సమస్యలను పరిష్కరించే అంశాలపై వార్డు కౌన్సిలర్లు మరియు వార్డు అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కార్యాచరణ ప్రణాళికను సమర్ధవంతంగా అమలు చేయాలని అధికారులు సూచించారు. సమావేశం అనంతరం అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి కార్యాచరణ ప్రణాళికను విజయవంతంగా అమలు చేయాలని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఇమ్మడి సుధీర్ కుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ నేతవత్ శిభారాణి, వార్డు కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, నునవత్ కమిలి, మాలోతు దేవేందర్, చిలువేరు రమ, తుమ్మల అరుణ, తిరుపతి వాణి, సెక్షన్ అధికారులు, వార్డు అధికారులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

- **99 రోజుల యాక్షన్ ప్లాన్- ప్రత్యేక పారిశుద్ధ్యం**



**నల్లబెల్లి ,మార్చి 06 (ప్రజాజ్యోతి):** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈరోజు మండలం లోని సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు అన్ని శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమములో మండల పంచాయతీ అధికారి పసర గొండ రవి గారు మాట్లాడుతూ సమస్త గ్రామ పంచాయతీలలో నేటి నుండి పది రోజుల వరకు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమములు నిర్వహించుటలో కార్యాచరణ సూచనలు,ఆదేశాలను తెలియజేశారు సమస్త గ్రామాలలో పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, సంస్థాగత నిర్వహణ, రికార్డుల నిర్వహణ, మరియు పరిపాలనా సామర్థ్యాన్ని మెరుగుపరచడం కోసం ప్రతి గ్రామపంచాయతీలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించుటకు గాను రోజువారీగా నిర్వహించవలసిన పనులు (యాక్షన్ ప్లాన్) అన్ని ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలను శుభ్రం చేయడం. గ్రామ పంచాయతీ, మండల, జిల్లా పరిషత్ కార్యాలయాల్లో ఉన్న పాత సామాగ్రి తొలగించడం, పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, మార్కెట్లు, హాస్టళ్లు, బస్టాండ్లు ఇతర ప్రభుత్వ సంస్థలు, వాణిజ్య వ్యాపార సంస్థల ఇంటి వద్దే తడి, పొడి చెత్తను వేరు చేయడం చెత్త సేకరణ, కంపోస్ట్ షెడ్ల నిర్వహణ పనులు పేరుకుపోయిన ఘన వ్యర్థాలను తొలగించడం. ఈ వెస్ట్ సేకరణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం. ప్రకృతి వనాల నిర్వహణ. రోడ్ల శుభ్రత మరియు డ్రైనేజీలలో పూడిక తీత పనులు. అన్ని వీధుల్లో బ్లీచింగ్ పౌడర్ మరియు సున్నం చల్లడం. నీరు నిల్వ ఉండకుండా డ్రైన్–ఎండ్ సోక్ పిట్స్ నిర్వహణ. ఓవర్ హెడ్ ట్యాంకుల శుభ్రత మరియు క్లోరినేషన్, వాడుకలో లేని, ప్రమాదకరంగా ఉన్న పాత బావులు మరియు బోరు బావులను పూడ్చివేయడం. ఎక్కువ చెత్తను ఉత్పత్తి చేసే వ్యాపారులు, ఫంక్షన్ హాల్ యజమానులతో సమావేశం. గ్రామ పంచాయతీ ఆస్తుల నిర్వహణ మరియు కార్యాలయాల తనిఖీ, 'ఫ్రైడే – డ్రై డే' పాటించడం. చెరువులు మరియు కుంటల శుభ్రత. దోమల నివారణకు అన్ని గ్రామాల్లో ఫాగింగ్ చేయడం. నర్సరీ పనుల పర్యవేక్షణ. వీధి కుక్కల సర్వే, వాటికి టీకాలు వేయడం మరియు సంతానోత్పత్తి నియంత్రణ చర్యలు. పారిశుధ్య కార్మికులకు సన్మానం. పి పి ఈ కిట్ల పంపిణీ మరియు వారికి ఉచిత ఆరోగ్య శిబిరం నిర్వహణ. చేయాలనీ అన్నారు ఈ కార్యక్రమం లో ఎపిఎమ్ సుధాకర్ సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# పోతారం, సోలీపూర్ పాఠశాలల్లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

- **విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధన**
- **ప్రతిభను చాటుకున్న విద్యార్థులు**
- **ముఖ్య అతిధులుగా సర్పంచ్ లు అంజయ్య శ్రీనివాస్ పాల్గొన్నారు**






**తరిగొప్పుల మర్చి 6 ప్రజాజ్యోతి :** మండలంలోని పోతారం మరియు సోలీపూర్ ప్రాథమికోన్నత పాఠశాలల్లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఒక రోజు ఉపాధ్యాయులు, అధికారులుగా బాధ్యతలు స్వీకరించి పాఠశాల నిర్వహణలో పాల్గొనడం విశేషంగా నిలిచింది. పోతారం ప్రాథమికోన్నత పాఠశాలలో 7వ, 6వ తరగతి విద్యార్థులు తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో దోమకొండ కీర్తీక ప్రధానోపాధ్యాయురాలిగా, కోట ప్రణయ ఏంఈఓగా బాధ్యతలు నిర్వర్తించారు. అలాగే అజయ్, రేవంత్, శివకృష్ణ, హరికృష్ణ, అక్షిత తదితరులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యతా భావం పెంపొందించేందుకు ఇటు వంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని తెలిపారు. ఉపాధ్యాయులు అనిత, సిద్ధారెడ్డి, క్రాంతి కుమారి, దివ్యవాణి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ భవాని, (అమ్మ ఆదర్శ పేరెంట్స్ కమిటీ) చైర్మన్ రేణుక, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొని హర్షం వ్యక్తం చేశారు. సోలీపూర్ మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు నిర్మలా రాములు ఆధ్వర్యంలో స్వయం పరిపాలన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ దండం శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా, తరిగొప్పుల స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ రెడ్డి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ చైర్మన్ సుజాత కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందనబోయిన క్రాంతి ఒక రోజు ప్రధానోపాధ్యాయురాలిగా, నందనబోయిన శ్రీనిధి డీఈఓగా, నడిగొట్టు సాయిశ్రీ ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించారు. ఉపాధ్యాయులు పద్మజ, పద్మావతి, సారంగపాణి, కార్తీక్, అంగన్వాడి టీచర్లు రవీనా, మంజుల, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడంతో పాటు ఫిబ్రవరి నెలలో అత్యధిక హాజరు నమోదుచేసిన విద్యార్థులను సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పిన మాటలను శ్రద్ధగా వింటూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు స్వయం పరిపాలన దినోత్సవం వంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఎన్‌సీసీ క్రమశిక్షణతో పాటు రక్షణ దళాల్లో అవకాశాలు కల్పిస్తుంది.

- **కమాండింగ్ ఆఫీసర్ ఆశిష్ భాస్కర్ ధనకే.**






**వర్ధన్నపేట, మార్చి 6, ప్రజా జ్యోతి** ఎన్‌సీసీ ద్వారా విద్యార్థుల్లో క్రమశిక్షణ పెంపొందడంతో పాటు రక్షణ దళాల్లో చేరేందుకు మంచి అవకాశాలు కల్పిస్తుందని ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ ఆశిష్ భాస్కర్ ధనకే పేర్కొన్నారు. శుక్రవారం వర్ధన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఎన్‌సీసీ యూనిట్‌ను 4(టి) ఎయిర్ స్క్వాడ్రన్ ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ గ్రూప్ కెప్టెన్ ఆశిష్ భాస్కర్ ధనకే సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్‌సీసీ విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో రక్షణ దళాల్లో సేవలు అందించేందుకు దారితీస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఎన్. మనుజేందర్ రెడ్డి అందిస్తున్న సేవలను ఆయన కొనియాడారు. అనంతరం ఎన్‌సీసీ మొదటి సంవత్సరం విద్యార్థులతో సమావేశమై 'ఏ' సర్టిఫికేట్ ప్రాముఖ్యత గురించి వివరించారు. పాఠశాలలో ఎన్‌సీసీ ఒక గొప్ప అనుభూతిని కలిగిస్తుందని, విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్ మాట్లాడుతూ వర్ధన్నపేట మండలంలోని విద్యార్థులు ఎన్‌సీసీ ద్వారా లభించే అవకాశాలను వినియోగించుకోవాలని, పాఠశాలలో ఎన్‌సీసీకి పెద్ద ఎత్తున ప్రవేశాలు పెరగాలని సూచించారు. అసోసియేట్ ఎన్‌సీసీ ఆఫీసర్ ఫస్ట్ ఆఫీసర్ ఎన్. మనుజేందర్ రెడ్డి మాట్లాడుతూ యూనిఫాం సర్వీసుల్లో శిక్షణ పొందుతున్న నేటి క్రమశిక్షణ గల క్యాడెట్లే రేపటి బాధ్యతగల పౌరులుగా మారుతారని తెలిపారు. అనంతరం ఆపరేషన్ సింధూర్లో పాల్గొని విజయవంతంగా సేవలు అందించిన గ్రూప్ కెప్టెన్ ఆశిష్ భాస్కర్ ధనకేను పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జీసీఐ శీతల్ రాణా, సర్జెంట్ జడేజా, సర్జెంట్ రెడ్డి, ట్రైనింగ్ ఐసీ అశోక్ కుమార్, ఉపాధ్యాయులు రాజేశ్వర్ రావు, అశోక్, కుమారస్వామి, దేవయ్య, రజని ప్రియదర్శిని, కళ్యాణి, సునీత, మంజు సుప్రియ, వెంకన్న, జయంజలి, సుధ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యాచరణ.

- ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు పి హెచ్ యు సి లో ఉచిత వైద్య శిబిరం ప్రారంచిన ఎమ్మెల్యే నాగరాజు.





**వర్ధన్నపేట/ ఐనవోలు మార్చి 6, ప్రజా జ్యోతి** ప్రజా పాలన–ప్రగతి ప్రణాళికలో భాగంగా ఐనవోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్పెషలిస్ట్ వైద్యులచే నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని ఎమ్మెల్యే నాగరాజు ప్రారంభించారు. తొలుత వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి ఘన స్వాగతం పలికారు. అనంతరం పిహెచ్సిలో ఏర్పాటు చేసిన వైద్య ఆరోగ్య సేవల రూం మరియు ఎక్స్రే రూం ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ, ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమం ద్వారా ప్రజలకు మరింత చేరువగా ప్రభుత్వ సేవలను అందిస్తున్నామని తెలిపారు. వివిధ మండలాల్లో నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవాలని సూచించారు.. ఆరోగ్యమే మహాభాగ్యమని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు , ఈ వైద్య శిబిరాల్లో స్పెషలిస్ట్ వైద్యులు ప్రజలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులను అందజేస్తారని తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో ఇలాంటి ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నామని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం విద్య, వైద్య రంగాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించిందని ఆయన తెలిపారు. ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాలు అందేలా ప్రభుత్వం పలు కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. అదే విధంగా వర్ధన్నపేట నియోజకవర్గం లోని పేద ప్రజలకు వైద్య చికిత్సల కోసం అధిక మొత్తంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు సమయానికి వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు సాగుతోందని చెప్పారు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు చిన్నవిగా కనిపించినప్పటికీ వాటిని నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ప్రజలకు సూచించారు... గ్రామాల్లో నివసించే ప్రజలకు వైద్య సదుపాయాలు సులభంగా అందేలా ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయడం ద్వారా ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని, ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు.ప్రజలు ఆరోగ్యంగా ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్న ఎమ్మెల్యే నాగరాజు వైద్య శిబిరాలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు మరియు చిన్నపిల్లలు తమ ఆరోగ్య పరిస్థితులను పరీక్షించుకోవడం ద్వారా భవిష్యత్తులో తలెత్తే అనారోగ్య సమస్యలను ముందుగానే నివారించుకోవచ్చని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని, ఆరోగ్య రంగాన్ని మరింత బలోపేతం చేయడానికి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని కావున ప్రజా ప్రతినిధుల నాయకులందరూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేసి ప్రజలందరూ ఈ సేవలు సద్వినియోపరుచుకునే విధంగా కృషి చేయాలని ఎమ్మెల్యే నాగరాజు గారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ డి ఎం హెచ్ ఓ అప్పయ్య, స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్యాధికారులు, ఆరోగ్య సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి దంపతుల గృహప్రవేశం



**చెన్నారావుపేట మార్చి 06 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి – పెద్ది స్వప్న రెడ్డి దంపతులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ మహోత్సవం శుక్రవారం హనుమకొండలో కన్నుల పండువగా జరిగింది. ఈ శుభ సందర్భాన్ని పురస్కరించుకొని చెన్నారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరై వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.మండల ఎన్నికల కన్వీనర్ జక్క అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో నాయకులు పెద్ది దంపతులను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్,మాజీ సొసైటీ చైర్మన్ మురహరి రవి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్లు అనుముల కుమారస్వామి, అమ్మ రాజేష్, కొండవీటి ప్రదీప్ కుమార్,సర్పంచ్ యాట సుధాకర్, మాజీ సర్పంచ్ శ్రీధర్ రెడ్డి,నాయకులు కుండే మల్లయ్య, తూటి శ్రీనివాస్, కదరి సాయిలు, ఎర్ర మల్లారెడ్డి, కడదూరి సంపత్ రెడ్డి, బానోత్ హరినాయక్,సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు ఐలయ్య, వెంకట రాములు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయము



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్06** శనివారం రోజున ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు 11కే వి గణపురం మండలం కొండాపూర్ ఫీడర్ లో చెట్లు కొట్టడం జరుగుతోంది కావున కొండాపూర్ ఫీడర్ పరిధి లోని విద్యుత్ వినియోగ దారులకు విద్యుత్ అంతరాయం ఉంటుంది, కావున విద్యుత్ వినియోగ దారులు సహకరించగలరని విద్యుత్ ఏఈ వెంకటరమణ తెలిపారు.

## సుదర్శన చక్ర చరప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 06** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలోని శ్రీ సీతారామాంజనేయ రాధా వేణుగోపాలస్వామి ఆలయం వద్ద నిర్వహించిన సుదర్శన చక్ర చరప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ చందుపట్ల కీర్తి రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలు,యజ్ఞ కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి కూడా పాల్గొని దేవాలయంలో జరుగుతున్న ఆధ్యాత్మిక కార్యక్రమాలను వీక్షించి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం దేశం, రాష్ట్రం అభివృద్ధి చెందాలని ప్రజలు సుఖశాంతులతో ఉండాలని స్వామివారిని ప్రార్థించారు.ఈ మహోత్సవంలో కీర్తి రెడ్డి ని గురు స్వాములు ప్రత్యంగిరి ఉపాసకులు లక్ష్మీనారాయణ సన్మానించి ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు నవీన్ రావు రాజశేఖర్ బనగాని, వేముల రమేష్ దుగ్గిశెట్టి పున్నం చందర్ ఆలయ కమిటీ చైర్మన్ బోయిన పల్లి హన్మంత్ రావు, పిన్నింటి మనిదప్ రావు మాధవ రావు కొల రవీందర్ అడుప సారంగం టెంట్ హౌస్ విజయ్ నరసింగ రావు బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల రాజు బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సయ్యద్ గాలిఫ్ రేగొండ మండల ఉపాధ్యక్షులు శివకృష్ణ సోషల్ మీడియా కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, భక్తులు స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించబడింది.

## ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక సమావేశం

- సర్పంచ్, కార్యదర్శులకు అవగాహన కల్పించిన ఎంపీడీవో



**ఖానాపురం /మార్చి 6 (ప్రజా జ్యోతి )** ఖానాపురం మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక కార్యక్రమంపై శుక్రవారం పలు గ్రామాల సర్పంచ్, పంచాయతీ కార్యదర్శులతో ఎంపీడీవో వనపర్తి అద్వైత అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంపీడీవో మాట్లాడుతూ.. ఈనెల 6 నుంచి జూన్ 12 వరకు చేపట్టబోయే 99 రోజుల అభివృద్ధి ప్రణాళికలో గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రత, ఆర్థిక వనరులు కల్పించుట, తాగునీరు మొదలగు అంశాలపై పలు సూచనలు చేశారు. శాఖల వారీగా 10 థీమ్ లతో 5 దశల్లో చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలను వివరించి, చేపట్టాల్సిన కార్యచరణ పై పలు సలహాలు తెలియజేశారు. ఈ సందర్భంగా సర్పంచులు దాసరి రమేష్, మాద్రాజు వెంకన్న, పెసరు రాణి తమ కార్యాచరణ, అభిప్రాయాలను వెల్లడించారు. అనంతరం మండలం లోని పలు గ్రామాల సర్పంచ్, కార్యదర్శులకు ఎంపీడీవో గ్రామ అభివృద్ధిపై ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ఎంపీఓ సునీల్ కుమార్, ఎపిఎం రమాదేవి పాల్గొన్నారు.

## ఐసిడిఎస్ సూపర్వైజర్ గా హేమలత



**నల్లబెల్లి, మార్చి 06 (ప్రజాజ్యోతి );** నల్లబెల్లి సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గా కె హేమలత గురువారం బాధ్యతలు చేపట్టారు. గతంలో నల్లబెల్లి సెక్టర్ సూపర్వైజర్ గా పనిచేసిన అరుణ బదిలీపై నెర్సంపేట సెక్టార్కు వెళ్లడంతో ఆమె స్థానంలో సంబంధిత శాఖ ఉన్నతాధికారుల ఆదేశానుసారము నల్లబెల్లి సెక్టర్ ఐసిడిఎస్ సూపర్వైజర్ గా బాధ్యతలు చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు అదే విధంగా రుద్రగూడెం సెక్టర్ సూపర్వైజర్ గా అదనపు బాధ్యతలు సైతం నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు.

## బీరన్న కుంటలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవన నిర్మాణం

- - 32 వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి



**వరంగల్ సిటీ, మార్చి 06(ప్రజాజ్యోతి ):** 32వ డివిజన్ పరిధిలోని ఎస్ఆర్ఆర్ తోట అర్బన్ హెల్త్ సెంటర్ నూతన భవన నిర్మాణానికై ప్రభుత్వ స్థలాన్ని నగర కార్పొరేషన్ కి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఖిల వరంగల్ తహసిల్దార్ ఇక్బాల్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. శుక్రవారం స్థానిక 32వ డివిజన్ కార్పొరేటర్ పల్లం పద్మ రవి మాట్లాడుతూ మంత్రి కొండా సురేఖ మురళి సహకారంతో 1 కోటి 40 లక్షల రూపాయలతో అత్యాధునిక భవన నిర్మాణాన్ని చేపట్టడం జరుగుతుంది. గతంలో 2005లో పల్లం రవి కార్పొరేటర్ గా ఉన్నప్పుడు అర్బన్ హెల్త్ సెంటర్ సాంక్షన్ చేసి ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగింది. నేటి వరకు అదే ఇక్కడ ప్రజలకు ఉపయోగపడుతుంది. ఇప్పుడు ప్రభుత్వం సహకారంతో నూతన భవనాన్ని బీరన్న కుంటలో నిర్మాణం చేపట్టబోతున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకు కార్పొరేటర్ పల్లం పద్మ రవి ధన్యవాదాలు తెలియజేశారు.

## ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక చర్చ సమావేశం



**నర్సంపేట మార్చి 6 (ప్రజా జ్యోతి)** నర్సంపేట ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నర్సంపేట పట్టణ అభివృద్ధికి సంబంధించిన సమస్యలను నర్సంపేట మున్సిపల్ చైర్మన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ ప్రస్తావించారు నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి ఆశీస్సులు, సహకారంతో ప్రజల మద్దతుతో గెలిచి, పట్టణ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. ప్రతిరోజూ ఉదయం నుంచే వార్డులలో తిరిగి ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కరించడానికి ప్రయత్నిస్తున్నాం నర్సంపేట పట్టణాన్ని మరింత అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడానికి మీ అందరి సహకారం ఎంతో అవసరం. అభివృద్ధి పనులకు మీ మద్దతు, సహకారం అందించాలని ఈ సందర్భంగా కోరారు.

## ఉప సర్పంచ్ ల ఫోరం జిల్లా కార్యదర్శి ఎన్నిక



**చిట్యాల (ప్రజాజ్యోతి ) మార్చి 6,** ఉప సర్పంచ్ ఫోరం జిల్లా జిల్లా కార్యదర్శిగా బుర్ర వెంకటేష్‌గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఉప సర్పంచ్ ల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోట్ల కార్తీక్ తెలిపారు. శుక్రవారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో జరిగిన ఉప సర్పంచ్ ల సమావేశంలో ఏకగ్రీవంగా వెంకటేష్ గౌడ్ ను ఎన్నుకోవడం జరిగిందని ఆయనతెలిపారు.విద్యార్థి దశ నుండి విద్యా సమస్యలపై పోరాటాలు చేశాడని రాజకీయం లో క్రియాశీలకంగా ఉంటూ ఇప్పటివరకు ప్రస్తుత బీజేపీ చిట్యాల మండల అధ్యక్షునిగా ప్రజా సమస్యలపై నిరంతరం శ్రమిస్తూ తన నిస్వార్థ తీరు పట్ల వైఖరిని గుర్తిస్తూ ఎన్నుకోవడం జరిగిందని బోట్ల కార్తీక్ తెలిపారు.ఈ సందర్భంగా బుర్ర వెంకటేష్‌గౌడ్ మాట్లాడుతూ ఉపసర్పంచ్ ల సమస్యల పరిష్కరించే దిశగా పనిచేస్తానని తన పై నమ్మకంతో బాధ్యతను అప్పగించిన రాష్ట్ర జిల్లా నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కోటగుళ్లు గణపేశ్వరునికి రూ. 20 వేలతొ పట్టు వస్త్రాల బహూకరణ




**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 06** ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ గణపేశ్వరునికి మండల కేంద్రానికి చెందిన పింగిలి రమేష్ చందర్ రెడ్డి,సూర్యమ్మ, సాదన్ రెడ్డి, దీప్తి దంపతులు శుక్రవారం స్వామివారికి పట్టు వస్త్రాలను బహుకరించారు.ప్రతి సంవత్సరం ఏడాది మొత్తానికి సరిపడా పట్టు వస్త్రాలను దంపతులు అందజేస్తారు. మొదట స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నూతన పట్టు వస్త్రాలను ఆలయానికి అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారికి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయానికి పట్టు వస్త్రాలను అందజేసిన రమేష్ చందర్ రెడ్డి సూర్యమ్మ సాదన్ రెడ్డి దీప్తి దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.

# స్థానిక సమస్యల పరిష్కారానికి "ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం

- **వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి,కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్**
- **బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే, మేయర్, కలెక్టర్**
- **చీపుర్లు చేతబూని కార్యాలయ ఆవరణలో శుభ్రత కార్యక్రమ నిర్వహణ**
- **శానిటేషన్ ప్రతిజ్ఞ నిర్వహించిన అధికారులు**






**వరంగల్ సిటీ, మార్చి06(ప్రజా జ్యోతి):** స్థానిక సమస్యల పరిష్కారానికి "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వరంగల్ (పశ్చిమ) ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, నగర మేయర్ గుండు సుధారాణి,కలెక్టర్ చాహత్ బాజ్ పాయ్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక" కార్యక్రమాన్ని శుక్రవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో ఎమ్మెల్యే మేయర్ కలెక్టర్ లు లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించి, చీపుర్లు చేతబట్టి కార్యాలయ ఆవరణలో శుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వహించిన శానిటేషన్ ప్రతిజ్ఞలో ప్రజాప్రతినిధులు కలెక్టర్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం వరంగల్ (పశ్చిమ)శాసన సభ్యులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశానుసారం ఈనెల 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడానికి ఆదేశాలు జారీ చేశారని, కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని మేయర్ కలెక్టర్ లతో కలిసి ప్రారంభించడం జరిగిందని, మన పట్టణాన్ని మనమే పరిశుభ్రంగా ఉంచుకోవడం మన బాధ్యత అని, చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా చెత్త డబ్బాల్లో వేసి స్వచ్ఛ ఆటో లకు అందజేయాలని అన్నారు. నగర మేయర్ మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమ ముఖ్య ఉద్దేశం ఒక్కో రోజు ఒక్కో కార్యక్రమాన్ని చేపట్టి విజయ వంతంగా నిర్వహించాలని ఆదేశాలున్నాయని ప్రధానంగా శానిటేషన్ కు వారం రోజుల పాటు కార్యక్రమాలను కేటాయించారని, దీనితో పాటు నీటి సరఫరా తో పాటు మహిళా దినోత్సవ కార్యక్రమ నిర్వహణను కూడా షెడ్యూల్ లో చేర్చారని, ప్రజల భాగస్వామ్యంతో ఏ కార్యక్రమమైనా విజయవంతం అవుతుందని భావించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, అధికారులు ప్రజా ప్రతినిధులు ప్రజలు సమన్వయంతో కలిసి పని చేసినపుడు అనుకున్న స్థాయిలో విజయవంతం అవుతాయని, ఇందుకోసం 66 డివిజన్ ల వ్యాప్తంగా ఉన్న కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, పాల్గొంటారని తెలిపారు. ఇప్పటికే నగరంలో తడి పొడి చెత్తను వేరు చేసి అందించే కార్యక్రమాన్ని ప్రారంభించామని, ఇండోర్ పర్యటనకు వెళ్ళి అక్కడి పారిశుధ్య విధానాలను అధ్యయనం చేయడం వల్ల వాటి అమలుకు ప్రస్తుతం చక్కని అవకాశం దక్కిందని, నగరంలోని వాటర్ ట్యాంక్ (ఈ ఎల్ ఎస్ ఆర్)ఉన్న ఆవరణను శుభ్రంగా ఉంచుతూ వాటికి అనువైన లైటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు నీటి సరఫరాలో ఎలాంటి జాప్యం లేకుండా చూడాలని అన్నారు. పారిశుద్ధ్యం, లైటింగ్ తదితర అంశాలకు సంబంధించి 99 రోజులలో అట్టి సమస్యలకు పరిష్కారం చూపుతామని ప్రజలందరూ ఈ కార్యక్రమాల్లో భాగస్వాములై విజయవంతం చేయాలని మేయర్ అన్నారు. హనుమకొండ జిల్లా కలెక్టర్/ బల్దియా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేయడానికి ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని ఇందులో భాగంగా పర్యావరణాన్ని పరిరక్షించడంతో పాటు వివిధ సమస్యలను పరిష్కారం చేసి ఫైల్ పెండెన్స్ క్లియర్ చేయాలని ఇందులో కేవలం మున్సిపాలిటీ కాకుండా రూరల్ అడ్మినిస్ట్రేషన్ లు ముఖ్య భూమిక పోషిస్తాయని , ప్రతి విభాగానికి ఒక వారం కేటాయించి అందులో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కరించేలా చూడాలని, పి హెచ్ సి స్థాయిలో స్పెషలిస్ట్ డాక్టర్ లతో హెల్త్ క్యాంప్ ల ఏర్పాటు, రైతు వేదికల్లో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, జీ డబ్ల్యు ఎం సి పరిధి లో దాదాపు 90 శాతం ప్రాజెక్ట్ లు ప్రారంభోత్సవాలకు సిద్ధం గా ఉన్నాయని, ఉర్సు, భద్రకాళి వడ్డేపల్లి బండ్ లలో పనులు కొనసాగుతున్నాయని, వాటిని ప్రారంభించేలా చూస్తామని వాహన షెడ్డులో ఫిల్టర్ బెడ్లలో పేరుకు పోయిన స్క్రాప్ ను క్లియర్ చేసి అట్టి పరిసరాలను పరిశుభ్రంగా తయారు చేయాలని, నగరంలో సమగ్ర సనిటేషన్ నిర్వహణ కోసం ప్రతి డివిజన్ కు ముగ్గురు వాలంటీర్స్ ఏర్పాటు చేసి వారి ద్వారా అవగాహన కలుగజేసి తడి పొడి చెత్తను వేరుగా అందించేలా చర్యలు చేపట్టడం జరిగిందని అన్నారు. ఇటీవల ఏం ఆర్ ఎఫ్ ప్రాజెక్ట్ కు ఆమోదం లభించిందని ఇందులో భాగంగా సేకరించిన చెత్తను ప్రాసెస్ చేసి అందులోనుండి పొడి చెత్తను వేరు చేసి మిగిలిన అంత్యాలను సిమెంట్ ఫ్యాక్టరీ లకు పంపించడం జరుగుతుందని తెలిపారు. సి ఎన్ డి వేస్ట్ కోసం టెండర్ పిలవడం జరిగిందని అన్నారు. నగరంలో జంక్షన్లు ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నాయని, గ్రాండ్ ఎంట్రెన్స్ లను స్మార్ట్ సిటీ లో ప్లాన్ చేశామని నగరం లో ఎంట్రీ అయ్యేక్రమం లో ఒక గ్రాండ్ లుక్ ఉంటుందని తెలిపారు. చిన్న చిన్న కారణాల వల్ల ఆగిపోయిన పనులను ఈ 99 రోజుల కార్యక్రమం లో పూర్తి చేస్తామని తెలిపారు. బల్దియా ప్రధాన కార్యాలయం లో గల వివిధ ఛాంబర్ లో స్వచ్ఛత కార్యక్రమాలు చేపట్టాలని ఏమైనా చెత్త చెదారం ఉంటే తొలగించి శుభ్రం చేసుకొని అందుకు సంబంధించిన ఫోటోలు తనకు పంపించాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి, సి హెచ్ ఓ రమేష్, అకౌంట్స్ అధికారి శివలింగం, ఇంచార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ లు ప్రసన్న రాణి, సమ్మయ్య, బిర్రు శ్రీనివాస్, ఏం హెచ్ ఓ డా.రాజేష్, హెచ్ ఓ లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో నూతన ఇందిరమ్మ ఇల్లు ప్రారంభించిన ఎమ్మెల్యే గండ్ర



**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 06** గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు కార్యక్రమం ఘనంగా ప్రారంభించరు . ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర సత్యానారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డీసీసీ అధ్యక్షులు బట్టు కర్ణకర్ ను , చెల్పూర్ గ్రామ సర్పంచ్ స్థానిక నాయకులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న ప్రజాహిత పథకాల వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లు పథకం ద్వారా గృహం లేని పేద కుటుంబాలకు సొంత ఇల్లు కల్పించడం కాంగ్రెస్ పార్టీ ప్రధాన లక్ష్యమని అన్నారు.ఈ పథకం ద్వారా అర్హులైన పేద కుటుంబాలకు గృహ నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ప్రతి పేద కుటుంబానికి గౌరవప్రదమైన నివాసం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ పెద్దలు, కార్యకర్తలు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నానమ్మ కష్టం ... మనవడి విజయం.

- అడవి గ్రామం ఏటూర్ నాగారం నుండి UPSC విజేత
- దైనంపల్లి ప్రవీణ్
- గ్రూప్–1లో 105 ర్యాంక్‌తో డీఎస్పీగా ఎంపిక.
- UPSCలో 793 ర్యాంక్ సాధించి మరో ఘనత.




**ఏటూర్ నాగారం మార్చి 06 ప్రజాజ్యోతి** మారుమూల అటవీ గ్రామీణ ప్రాంతంలో పేదరికం మధ్య పెరిగిన యువకుడు దైనం పల్లి ప్రవీణ్ తన పట్టుదలతో దేశ స్థాయి విజయాన్ని అందుకుని అందరికీ ఆదర్శంగా నిలిచాడు. చిన్నతనంలోనే తల్లి తండ్రులను కోల్పోయిన అతన్ని నానమ్మ ఎల్లమ్మ. తన కష్టార్జితంతో పెంచి పెద్ద చేసింది. పరిశుద్ధ కార్మికురాలిగా పని చేస్తూ వచ్చిన కొద్దిపాటి జీతంతో మనవడిని చదివించడమే ఆమె ఆశగా పెట్టుకుంది. అనేక కష్టాలు, ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా ఆ యువకుడు తన లక్ష్యాన్ని మాత్రం మరిచిపోలేదు. చదువే తన భవిష్యత్తును మార్చగలదని నమ్మి కసి పట్టుదలతో చదువుకున్నాడు. దేశంలో అత్యంత కఠినమైన పరీక్షగా పేరుగాంచిన UPSC పరీక్షలకు సిద్ధమయ్యాడు. పలుమార్లు పరీక్షలు రాసి ఇంటర్వ్యూ వరకు వెళ్లి కూడా విజయం సాధించలేకపోయాడు. అయినప్పటికీ ఓటమిని అంగీకరించకుండా మరింత కష్టపడి ప్రయత్నాలు కొనసాగించాడు. తన శ్రమకు ఫలితంగా రాష్ట్ర స్థాయి గ్రూప్–1 పరీక్షల్లో 105వ ర్యాంక్ సాధించి డీఎస్పీగా ఎంపికయ్యాడు. ప్రస్తుతం డీఎస్పీగా శిక్షణ పొందుతున్నాడు. ఇదే సమయంలో తాజాగా ప్రకటించిన UPSC సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో 793వ ర్యాంక్ సాధించి మరోసారి తన ప్రతిభను నిరూపించాడు. అడవి గ్రామం ఏటూర్ నాగారం నుండి దేశ సేవల వరకు ఎదిగిన ఈ యువకుడి విజయ గాథ అనేక మంది యువతకు ప్రేరణగా నిలుస్తోంది. నానమ్మ త్యాగం, మనవడి పట్టుదల కలిసివచ్చినప్పుడు అసాధ్యం అనేది ఉండదని ఈ కథనం చెబుతోంది. ఈ విజయంతో గ్రామ ప్రజలు, మిత్రులు, పలువురు ప్రముఖులు యువకుడికి అభినందనలు తెలియజేస్తున్నారు. "కష్టపడి చదివితే విజయం తప్పక లభిస్తుంది" అనే సందేశాన్ని ఈ యువకుడు తన జీవితంతో మరోసారి చాటిచెప్పాడు.

## పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం




**గణపురం ప్రజాజ్యోతి మార్చ్ 06** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవాపూర్ మండలం కాళేశ్వరం గ్రామంలో పి ఎం శ్రీ జెడ్ పి ఎస్ హెచ్ పాఠశాలలో గురువారం పదవ తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బాసిరి అన్నపూర్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మొత్తం పాల్గొని పదవ తరగతి విద్యార్థులకు వారి భవిష్యత్తు చదువుల్లో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు సూచించారు. ఈ సందర్భంగా తొమ్మిదవ తరగతి విద్యార్థులు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేకంగా వీడ్కోలు కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమం ఆనందకర వాతావరణంలో జరిగింది. చివరగా పదవ తరగతి విద్యార్థులు తమ అనుభవాలను పంచుకొని ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## వింత చేప కలకలం.. అకేరు వాగులో విదేశీ జాతి చేప ప్రత్యక్షం!



**పర్వతగిరి, మార్చి 06 (ప్రజాజ్యోతి)** పర్వతగిరి మండల పరిసర ప్రాంతం అకేరు వాగులో ఒక వింత ఆకారంలో ఉన్న చేప లభ్యమవడంతో గ్రామస్తుల్లో ఆసక్తి, ఆశ్చర్యం కలిసిన పరిస్థితి నెలకొంది. ధూప తండా గ్రామానికి చెందిన ఓ వ్యక్తి అకేరు వాగులో చేపలు పట్టే సమయంలో ఈ విచిత్ర ఆకారంలో ఉన్న చేపను పట్టుకున్నాడు. సాధారణంగా కనిపించే చేపలతో పోలిస్తే దీని శరీరం గట్టిగా ఉండటం, పైభాగంలో ముళ్లలా పైకి ఎగసిన రెక్కలు, శరీరమంతా ప్రత్యేక ఆకారపు గీతలు ఉండటంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. ఈ చేపను చూసేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో చెరువు వద్దకు చేరుకుని పరిశీలించారు. నిపుణుల ప్రకారం ఈ చేప (సైల్ఫిన్ అర్మోరెడ్ క్యాట్ ఫిష్ లేదా ప్లేకోస్టమ్స్) గా పిలిచే విదేశీ జాతికి చెందినదిగా భావిస్తున్నారు. దక్షిణ అమెరికా ప్రాంతాలకు చెందిన ఈ చేపలను సాధారణంగా ఆక్వేరియంలలో అలంకార చేపలుగా పెంచుతారు. అయితే కొంతకాలం తరువాత వాటిని చెరువులు, కాలువల్లో విడిచిపెట్టడం వల్ల ఇప్పుడు సహజ జలాశయాల్లో కూడా కనిపిస్తున్నాయని మత్స్య నిపుణులు చెబుతున్నారు. ఈ చేప శరీరం గట్టి పలకల వంటి కవచంతో ఉండటం వల్ల దీనిని "ఆర్మర్డ్ క్యాట్‌ఫిష్" అని పిలుస్తారు. నీటి అడుగుభాగంలో ఉండే ఆల్గీ, పచ్చిక వంటి వాటిని తింటూ జీవిస్తుంది. అయితే ఈ విదేశీ జాతి చేపలు చెరువుల్లో పెరిగితే స్థానిక చేపల సంఖ్య తగ్గే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. కొన్ని ప్రాంతాల్లో ఈ చేపలు ఎక్కువగా పెరగడం వల్ల చెరువుల ఎకోసిస్టమ్ దెబ్బతిన్న ఘటనలు కూడా నమోదయ్యాయని చెబుతున్నారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈ చేపను మండలంలోనే మొదటిసారిగా చూసినట్టు చెబుతున్నారు. ఇలాంటి చేపలు కనిపిస్తే వెంటనే మత్స్యశాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామస్తులకు సూచిస్తున్నారు. చెరువుల్లో విదేశీ జాతి చేపలు పెరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## పెద్ది సుదర్శన్ రెడ్డి గృహప్రవేశం: శుభాకాంక్షలు తెలిపిన అజయ్ కుమార్

- బిఆర్ఎస్ నాయకులకు కొలహలం



**నెక్కొండ మార్చి 6 (ప్రజా జ్యోతి)** నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నూతన గృహప్రవేశ వేడుకకు బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలివచ్చారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీ రాజ్ మాజీ ట్రిబ్యునల్ సభ్యులు, మాజీ ఎంపీపీ గటిక అజయ్ కుమార్ పాల్గొని సుదర్శన్ రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకలో మాజీ జడ్పీటీసీ లావుడ్య సరోజ–హరికిషన్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంగని సూరయ్య, వైస్ ఎంపీపీ ధోనికేనా సారంగపాణి, సీనియర్ నాయకులు కొమ్ము రమేష్ యాదవ్, మాజీ మార్క్ ఫెడ్ డైరెక్టర్ సులం రాజి రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తాటిపెల్లి శివకుమార్ పాల్గొన్నారు. వీరితో పాటు మాజీ సర్పంచులు బాధవత్ రవి, వడ్డే సురేష్, బొల్లెబోయిన వీరస్వామి, మాజీ ఉప సర్పంచ్ దేవనబోయిన వీరబద్రం, నాయకులు కారింగుల సురేష్, సోలేటి రవికుమార్, మంగి శెట్టి రవి కుమార్, నవీన్, బొల్లెపెల్లి శ్రవణ్ కుమార్, తిప్పని సుభాష్ తదితరులు సుదర్శన్ రెడ్డిని కలిసి అభినందనలు తెలియజేశారు.

# పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలి

- జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా



**జనగామ జిల్లా ప్రతినిధి, మార్చి 06 ( ప్రజాజ్యోతి):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాల పరిసరాలు పరిశుభ్రం గా ఉండాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఉపాధ్యాయులను ఆదేశించారు. జిల్లాలోని బచ్చన్నపేట మండల కేంద్ర పరిధిలో గల కేజీబీవీ పాఠశాలను జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా★ శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో గల కిచెన్ ను సందర్శించి కూరగాయలు తాజా గా ఉన్నాయా లేదా అని, వంట సరుకుల నాణ్యత ను , గుడ్లను నీటిలో వేసి వాటి నాణ్యతను కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. పాఠశాలను ప్రతి రోజూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఉపాధ్యాయుల, విద్యార్థుల హాజరు గురించి ఎస్ఓను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యార్థులతో మాట్లాడుతూ. ఉదయం అల్పాహారం ఏం పెట్టారు. ఎలా ఉంది అని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకి పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఎస్ఓ గీత, తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరంగా విద్యుత్ వైర్లు



**దేవరుప్పుల మార్చి 6, (ప్రజాజ్యోతి)** విద్యుత్ సిబ్బంది తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారు. దేవరుప్పుల మండలం దేవుని గుట్ట తండా గ్రామంలోని గ్రామ పంచాయతీ బోర్ కు ఉన్న విద్యుత్ కనెక్షన్ వైర్లు కిందికి వేలాడుతూ.. ప్రమాదకరంగా మారాయి. వైర్ల కిందనే చెరువు నీళ్లు, పొలాలకు వెళ్లే దారి ఉండటంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. ఇక బోర్ రిపేర్ కు వస్తే అంతే సంగతి అని, ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకోవడం లేదని వాపోయారు. సమస్యను పరిష్కరించాలన్నారు.